సంపుటి 5 సంచిక 5 మార్చి-ఏప్రిల్ 2017

# పల్లెసృజన

www.pallesrujana.org

honeybee.org

## గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక







# ప్రేమ, జ్ఞానం పంచే వృక్షం



చాలా కాలం క్రితం ఒక తోటలో ఒక యాపిల్ చెట్టు ఉండేది. ఒక చిన్న పిల్లవాడు ప్రతిరోజూ దానిచుట్టూ తిరిగి ఆడుకుంటూ ఉండేవాడు. అతనా చెట్టు ఎక్కి పళ్ళు తిని దాని నీడలో కునుకు తీసేవాడు. అతనికి ఆ చెట్టంటే చాలా ఇష్టం. ఆ చెట్టుకీ అతనంటే ప్రాణం. క్రమంగా పిల్లవాడు పెద్దవాడయ్యాడు. చెట్టు దగ్గరికి ఆడుకోవటానికి రావటం లేదు. చెట్టుకి చాలా బాధేసింది.

ఒకరోజు ఆ పిల్లవాడు చెట్టు దగ్గరికి వచ్చాడు. చెట్టు జాలిగా "నాతో ఆడుకోవటానికి రావా?" అని అడిగింది. దానికతను "నేనేం చిన్నపిల్లవాడిని కాదిప్పుడు, చెట్లచుట్టూ పరిగెత్తి ఆడుకోవటానికి. నాకిప్పుడు బొమ్మలు కావాలి, అవి కొనుక్కోవటానికి డబ్బులు కావాలి" అన్నాడు. దానికాచెట్టు పిల్లవాడిమీదుండే మమకారం కొద్ది "నా దగ్గర డబ్బు లేదుగానీ, నువ్వొక పనిచెయ్, నా పళ్ళన్నీ తీసుకెళ్ళి అమ్మెయ్, డబ్బు వస్తుంది. దాంతో నీకు కావలసిన బొమ్మలు కొనుక్కో" అన్నది. పిల్లవాడు ఆనందంగా పళ్ళన్నీ ఎరుకుని వెళ్ళిపోయాడు. చెట్టు విచారంగా ఉండిపోయింది.

ఇంకొంత కాలానికి పిల్లవాడు మళ్ళీ వచ్చాడు. చెట్టుకెంతో ఆనందం వేసింది. తనతో ఆడుకోవటానికి ఆహ్వానించింది. దానికతను నాకు ఆడుకునే సమయం లేదు, నాకు పెళ్ళయింది, నా కుటుంబం కోసం సంపాదించాలి, నివసించడానికో ఇల్లు కావాలి, దానికి నువ్వు సహాయం చేసి పెట్టగలవా?" అన్నాడు. చెట్టు "క్షమించు నా దగ్గర ఇల్లు లేదు కానీ ఒక పనిచెయ్. నువ్వు నా చెట్టు కొమ్మను కొట్టుకొని వెళ్ళి ఇల్లు కట్టుకో" అన్నది. అతను ఆనందంగా చెట్ల కొమ్మలన్నీ నరికి తీసుకొని వెళ్ళిపోయాడు. చెట్టుకి అతనికి సహాయం చేయగలిగినందుకు చాలా ఆనందం వేసింది. కానీ, అతను మళ్ళీ వెళ్ళిపోయినందుకు చాలా విచార పడింది.

ఎండా కాలంలో ఒకరోజు అతను మళ్ళీ చెట్టు దగ్గరికి వచ్చాడు. చెట్టుకు పరమానందం వేసింది. "రా వచ్చి నాతో ఆడుకో" అన్నది. దానికతను "నాకు చాలా విచారంగా ఉంది, నేను పెద్దవాన్నయిపోతున్నాను, నా ఆహ్లాదం కోసం పడవలో ప్రయాణించి, సేద తీర్చుకోవాలి అనుకుంటున్నాను, నీ దగ్గర పడవ ఉందా?" అన్నాడు. దానికా చెట్టు "పడవైతే లేదుగానీ, నా బోదెను నరికి పడవ చేసుకో, దాన్లో ప్రయాణించి ఆనందంగా ఉండు" అన్నది. అతను అలాగే చేసి సుదూర ప్రాంతాలకు వెళ్ళిపోయాడు. చాలా కాలం తిరిగి రాలేదు. చెట్టు విచారంగా ఉండిపోయింది.

చాలా కాలం తర్వాత అతను తిరిగి వచ్చాడు. అతన్ని చూసి చెట్టు "బాబూ నీకివ్వడానికి నా దగ్గర ఇంకేమీ లేదు, శుష్కించి పోతున్న నా వేర్లు తప్ప" అన్నది. దానికతను "నాకూ ఎక్కువేం అక్కర్లేదు, నేను ఇన్ని సంవత్సరాలు పని చేసి చేసి అలసిపోయాను, ఇక నాకు కావలసింది కేవలం విశ్రాంతి మాత్రమే" అన్నాడు. దానికా చెట్టు "నిజమే పాత వేర్లకన్నా విశ్రాంతి తీసుకోవటానికి మేలైన చోటు లేదు, నా వేర్లను ఆనుకుని కూర్చుని విశ్రాంతి తీసుకో" అన్నది. అతను అలసటగా చెట్టు వేర్లను ఆనుకుని కూర్చుండిపోయాడు. చెట్టు విచారంగా నవ్వింది.

ఈ కథ అందరికోసం. కథలోని చెట్టు తల్లిదండ్రులకు, వృద్ధులకు ప్రతీక. వారివద్ద అపారమైన ప్రేమ, జ్ఞానం ఉన్నాయి. వారికి కేవలం కావలసింది కొంచెం ఆదరణ అంతే......

– హనీబీ 14(2) – 2003

సంపుటి-5 సంచిక - 5

# పల్లెసృజన

మార్చి - ఏప్రిల్ 2017

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
బ్రిగేడియర్
పోగుల గణేశం (రిటైర్డ్)

సంపాదకులు :
జమ్ములమడక శశిమోహన్

ఉప సంపాదకులు :
పల్లె వీర రాఘవ రెడ్డి

సలహాదారులు :
డా. కె.ఎల్. రావు
ప్రొ. అనిల్ గుప్త
డా. గీర్వాణి
శ్రీ పి. చంద్రకాంత్ శర్మ
జాగర్లమూడి దుర్గాప్రసాద్
శ్రీమతి అరుణ గణేశం
శ్రీ జమ్ములమడక శ్రీకర్

కార్టూన్లు :
వెంకట్ సిద్ధు

## ఈ సంచికలో...


- 'పల్లెసృజన' కథనానికి అద్భుత స్పందన - 3
- అమ్మకానికి సిద్ధంగా వున్న ఇన్నోవేషన్లు - 6
- 'మట్టి'తో రైతుల చింతలు తీరుస్తున్న చింతల వెంకటరెడ్డి - 10
- 22వ చిన్న శోధయాత్ర - 18
- 'మర్రి లక్ష్మణ్ రెడ్డి' ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ ఎక్స్‌పో - 21
- 'హితం కళాశాల'లో రైతుల ఆవిష్కర్ల ప్రదర్శన-23
- అరటి బోదెలతో ఆరోగ్యవంతమైన 'షేవింగ్ బ్రష్'-25
- ఇతర రాష్ట్రాల పల్లెకబుర్లు - 27
- మొబైల్ రైతు బజారు - 29

కవర్ లోపలి పేజీల్లో ....

**ప్రేమ, జ్ఞానం పంచే వృక్షం**

హనీబీ కథ,

రైతుల కోసం రైతులు తయారు చేసిన సేంద్రియ పురుగు మందులు

మధ్య పేజీలో :

ఎన్ఐఎఫ్ 9వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో తెలుగు వారికి పురస్కారాలు

ప్రతి పేజీలో అబ్దుల్ కలాం గారి సూక్తులు


ఎడిటోరియల్ అడ్రస్ :
పల్లెసృజన, 102,
వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్.
పిన్- 500 094.

ఫోన్ :
040-27111959
98660 01678

E-mail :
president@pallesrujana.org

Visit at :
www.pallesrujana.org

డి.టి.పి. & డిజైనింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
81257 99904
E-mail :
narendragrafixhyd@gmail.com

## HoneyBee Regional Collaborators & Publications

**Honey Bee C/o Prof. Anil Gupta**
Indian Institute of Management
Vastrapur, Ahmedabad - 380 015.
Gujarat, India. Ph.: 91-79-26324927, Fax : 91-79-26307341
E-mail : honeybee@sristi.org. http://www.sristi.org

**Aama Akha Pakha (Oriya)**
**Dr. Balaram Sahu,**
3R BP 5/2, BP Colony, Unit-8,
Bhubaneswar-751 012.Orissa.
E-mail : balaram_sahu@hotmail.com

**Hittalagida (Kannada)**
**Dr. T.N. Prakash**
Department of Agricultural Economics,
University of Agricultural Economics,
GKVK, Bangalore-560 065.
E-mail : prakashtnk@yahoo.com

**Num Vali Velanmai (Tamil)**
**P. Vivekanandan,**
SEVA, 45, T.P.M.Nagar,
Virattipathu, Madurai - 625 010.
Tamil Nadu, India.
Phone: 0452 - 238 09 43(O), 0452- 238 36 19 ®
e-mail: vivekseva@gmail.com

**Loksarvani (Gujarati) and**
**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P.O. Box No. 1550.
Ambawadi, Ahmedabad - 380 015.
E-mail : loksarvani@sristi.org
sujhbujh@sristi.org

**Ini Karshakan Samsarikkatte**
**(Malayalam)**
**James T J,**
Peemade Development Society,
Peermade, Idukki-685 531, Kerala.
E-mail : pedes@md2.vsnl.net.in

Printed, Published and Owned by **Brig. Pogula Ganesham,** Chief Editor, Published from 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad-500 094, A.P. Ph.: 040-27118555, Mobile : 098660 01678 and Printed at **M/s Narendra Graphics,** 1-5-1055/2/14, Flat No. 102, B. Block, Silver Springs Residency, Saibaba Nagar, Old Alwal, Secunderabad - 500 010. Ph.: 81257 99904, Editor Sri **J. Sesimohan.**

# పల్లె ప్రస్థానం ఎటు?

ఒకప్పుడు "పల్లెటూళ్ళే దేశానికి పట్టుగొమ్మలు" అని సినిమాలు తీశాం, కథలు వ్రాశాం, వ్యాసాలు వ్రాసి పాటలు పాడాం. కానీ ప్రస్తుత పరిస్థితి దానికి భిన్నంగా ఉంది. అభివృద్ధి పేరిట పట్టణ పోకడలను గ్రామాల్లోకి దిగుమతి చేసుకోవటంతో గ్రామంలోని సాంఘిక, సాంస్కృతిక, ఆత్మీయతా భావన, ఆచారాలు, సంస్కారాలకి తిలోదకాలిస్తున్నాం. ఒకప్పుడు గ్రామాలు వాటి అవసరాలను అవే తీర్చుకుంటూ స్వతంత్ర ప్రతిపత్తి కలిగి ఎవరిమీదా ఆధార పడకుండా ఉండే వాటిని ఇప్పుడు ప్రతి దానికీ ఇతరులమీద, పట్టణాలమీద ఆధారపడేలా చేసుకుంటున్నాం. యంత్రాలను తెచ్చి పశువులను దూరం చేశాం. బోరు బావులను త్రవ్వి బావులు, చెరువులను ఎండబెట్టేశాం. కరెంటు వైర్లు, సిమెంటు కప్పులు, చెట్లునరకటం, సెల్ టవర్లను తెచ్చుకొని పక్షులను, పురుగులను కానరాకుండా చేసుకున్నాం. పోరంబోకు భూములకు పట్టా ముసుగు కప్పి, పంచేసి, పశువులకు గ్రాసం లేకుండా చేసుకున్నాం. కులవృత్తులను కనుమరుగు చేసి, నిరుద్యోగులను పెంచుకున్నాం. గ్రామీణ కళలను అంతరింపజేసి, కోలాటాలు, బ్రతుకమ్మ, ఉగ్గు కథలను టీవీలకే పరిమితం చేశాం. ప్రకృతితో కలిసి బ్రతకడం మానేసి, దానికి వ్యతిరేక విధానాలు చేపడుతున్నాం. అన్నీ పుష్కలంగా లభించే ఊళ్లలో పాలు, కూరగాయలు, ఇంధనం, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, యంత్రాలు, కరెంటు, చివరికి నీళ్ళు కూడా బయటనుంచి తెచ్చుకునే పరిస్థితి కల్పించుకున్నాం. గ్రామాల్లో ఎదురుగా వుండే సాంప్రదాయ వైద్యులను, మంత్రసానులను నిర్లక్ష్యం చేసి, పట్టణాల్లో డాక్టర్ల వద్దకు పరుగులు తీస్తున్నాం. పర్యవసానంగా ఇదివరకు లేని ఖర్చులు రావటమే కాక, గ్రామీణ వైద్యుల తరం అంతరించిపోతోంది. మేకలు, కోళ్ళు, పందుల పెంపకాన్ని తగ్గించటంతో అదనపు ఆదాయం మాట అటుంచి, ఆహారపు ఖర్చులు పెరిగేలా చేసుకున్నాం. మన బట్టలు మనం నేయటం మానుకుని మిల్లు బట్టలపై మమకారంతో ఖర్చులు పెంచుకున్నాం. పిల్లల చదువులు గ్రామీణ వికాసానికి కాకుండా, విదేశాలకు, పట్టణాలకు, పరిశ్రమల కొరకు తయారు చేస్తున్నాం. చివరికి ఊళ్ళో మిగిలేదెవరు? ఊరైనా మిగులుతుందా? ప్రకృతి, పశువులు, పాడి, పంట, మనం అనే భావన లేని ఊరు కూడా ఊరేనా?

'స్వతంత్ర ప్రతిపత్తి' నుండి 'ఇతరులపై ఆధారపడే' స్థితికి దిగజారిన మనదేశ పల్లెల ప్రస్థానాన్ని తిరిగరాయవలసిన అవసరముందా? రాయగలమా? ఈ రకమైన అభివృద్ధి పేరిట మన పల్లెలు తమ అస్తిత్వాన్ని కోల్పోవటం కొనసాగాల్సిందేనా?

'దేశమొక సముద్రమైతే, గ్రామాలు ఆ సముద్రాన్ని గుర్తింపజేసే అలలు' అన్నారు మహాత్మా గాంధీ. అలలు వేరుగా కన్పించినా అవి సముద్రంలో భాగమే. సముద్ర శక్తిని ప్రపం చాటేవి అలలు అయితే దేశ ప్రతిష్టను చాటేవి గ్రామాలు. వాటి ప్రతిపత్తిని, స్వాతంత్ర్యాన్ని కలకాలం కాపాడటం దేశ సుభవిష్యత్తుకు సూచకం అన్నారాయన. సముద్ర శక్తి అంతా అలల్లోనే వుంటుంది. దాన్ని సరియైన పద్ధతిలో వాడుకోవటం ఎలా? అన్నదే ప్రశ్న. 'దేశ భవిష్యత్తు దాని గ్రామాల ప్రతిపత్తిని, స్వాతంత్ర్యాన్ని కాపాడటంతో ముడిపడి వుంది' అన్నారాయన.

21వ శతాబ్దంలో రెండవ దశకం సగంలో వున్న మనం, మన గ్రామాల భవిష్యత్తుపై కీలక నిర్ణయాలు చేయాల్సి వుంటుంది. పారిశ్రామిక అభివృద్ధి ఎంతో ప్రాధాన్యమని నమ్మి, ఆ దిశగా ముందడుగు వేస్తున్నాం. పారిశ్రామిక అభివృద్ధితో ఉద్యోగావకాశాలు, జీవన ప్రమాణాలు పెరిగి ప్రజలు తమ జీవితావసరాలను సులభంగా సాధించుకోగలరన్న ఒక గట్టి నమ్మకంతో దానికంత ప్రాముఖ్యతనిచ్చాం. కానీ అలా జరగలేదని రుజువైంది. ఈమధ్య 'నీతి ఆయోగ్' సభ్యులొకరు గత పదేళ్ళలో పారిశ్రామికాభివృద్ధి 20 శాతం పెరిగితే ఉద్యోగావకాశాలు మాత్రం 0.5శాతం మాత్రమే జరిగాయని తేల్చి చెప్పారు. పరిశ్రమలలో ఉద్యోగావకాశాలు పెరగాలంటే మానవ శక్తి అధికంగా అవసరమయ్యే పరిశ్రమలకి ప్రాధాన్యతనివ్వాలి. అందరికీ పరిశ్రమల ద్వారా ఉద్యోగాలివ్వడం సాధ్యం కాదు కనుక వ్యవసాయ ప్రధాన దేశమైన మన దేశంలో పల్లెలలో యువత వ్యవసాయ రంగంలో నిమగ్నమయ్యే పరిస్థితులను కల్పించాలి. వ్యవసాయాన్ని లాభసాటి అయ్యేలా చేసి, వ్యవసాయదారుల ఆదాయం పెరిగేలా చెయ్యాలి. గ్రామాలు ఇతరులపై ఆధారపడే పరిస్థితి మారాలి అంటే ఆ గ్రామ ప్రజలు తమ గ్రామ వికాసంలోనే పాలు పంచుకునే పరిసిస్థతులను ప్రోత్సహించాలి. అలా చేయగలిగిన నాడు "పల్లెటూళ్లు మన దేశానికి పట్టుగొమ్మలు" అని తిరిగి చెప్పగలుగుతాం. అదే మా కల......! ఇది నెరవేరాలన్న ఆశతో....



భవదీయ

బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం

**కష్టాలు నిన్నుసాధించటానికి రాలేదు.... నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నీవునిరూపించుకునేందుకే వచ్చాయి...**

# 'పల్లెసృజన' కథనానికి అద్భుత స్పందన



గత సంచికలో (జనవరి–ఫిబ్రవరి 2017) 'పల్లెసృజన' పత్రికలో 'అంతరించిపోతున్న జాడి, కంబళ్ళ నేత పరిశ్రమ' శీర్షికన ప్రచురించిన కథనం పాఠకులకు గుర్తుండే వుంటుంది. కర్నూలు జిల్లా, పర్ల గ్రామంలో కనుమరుగైపోతున్న పరిస్థితుల్లో వున్న ఈ నేత కళను, దానిపై ఆధారపడి వున్న ఆ కళాకారులు పడుతున్న ఇబ్బందుల గురించి కళ్ళకు కట్టినట్టు వ్రాసిన కథనమది. కథ ప్రచురించిన తర్వాత పర్ల గ్రామంలోని ఆ కంబళ్ళ తయారీ నేత కార్మికులకి ఏవిధంగా సహాయం చేయాలి అని 'పల్లెసృజన' కార్యాలయంలో బ్రిగేడియర్ గణేశం గారి ఆధ్వర్యంలో చాలాసార్లు చర్చించడం జరిగింది.

ఈ సమయంలో 'పల్లెసృజన' శ్రేయోభి లాషులు మధ్యప్రదేశ్ విశ్రాంత నీటిపారుదల శాఖ విశ్రాంత ఇంజనీర్ శ్రీ వెంపటి రామాంజ నేయ శర్మ గారు, ఫోన్ ద్వారా కర్నూలు జిల్లా వడ్డె గ్రామానికి చెందిన అభ్యుదయ రైతు, సమాజ సేవకుడు శ్రీ పోచా చిన్న నాగిరెడ్డి తమవంతు సహాయం చేయటానికి ముందుకు వచ్చారు. వీరు చేయదలచుకున్న సహాయంతో ముందుగా ఉన్ని బ్యాంకు ఏర్పాటు చేయాలనే ప్రయత్నాన్ని ఆ గ్రామ వాసులకి



వర్షం వచ్చినపుడు పక్షులన్నీ నీడను వెతుక్కుంటాయి కానీ గద్దలు వర్షానికి తడవకుండా మేఘాల పైనుంచి ప్రయాణిస్తాయి.

తెలియజేయటానికి 'పల్లెసృజన' సభ్యులు శ్రీ శశిమోహన్, దుర్గాప్రసాద్, రాఘవ రెడ్డిలు, ఆర్థిక సహాయం అందించిన శ్రీ శర్మ, నాగిరెడ్డి గార్లతో పర్ల గ్రామం సందర్శించి, అక్కడి నేత కార్మికులతో వివరంగా చేయవలసినవి, చేస్తున్నవి వివరించి దాతలను నేత కార్మికులతో అనుసంధానం చేయటం జరిగింది.

ఆ గ్రామాని కి చెందిన సుభాని, సుంకన్నలు మా చేతుల్లో కళ ఉంది, కొనటానికి వినియోగదారులున్నారు, మా ఇబ్బందల్లా సమయానికి కావలసినంత ఉన్ని దొరకటం లేదు. ఆ ఒక్కటీ ఉంటేనా..... అన్న మాటలు వారు చెప్తున్నపుడు ఈ ఒక్క ఇబ్బంది దాటితే తిరిగి మరుగైపోయే ప్రమాదంలో వున్న ఆ కళ ఉద్ధరించగలమన్న వాళ్ళ ఆత్మ విశ్వాసం చూసి సభ్యులు, దాతలు వారికి కావలసిన ఉన్ని ఎలా ఏర్పాటు చేయాలి? అని చర్చించుకుని శ్రీ దుర్గాప్రసాద్ గారు మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ శ్రీ రొనాల్డ్ రాస్ గారి సహాయంతో ఆ జిల్లా నుండి కొంత ఉన్నిని సేకరించే అవకాశముంది అనటమే కాకుండా, వెంటనే ఆ ఏర్పాట్లు కూడా చేశారు.

వీర రాఘవరెడ్డి బెంగుళూరులో నివసిస్తున్న తమ కుమారుడు నరేంద్రనాథ రెడ్డి సహాయంతో కర్నాటక ప్రభుత్వం వద్దనుండి కూడా ఉన్నిని తెప్పించే ఏర్పాటుకు ఆ శాఖతో సంప్రదించి అనుసంధానం చేశాడు. ఈ కళను ఉద్ధరించటానికి 'ఉన్ని బ్యాంకు' ఏర్పాటు చేయాలన్న ప్రక్రియలో ఉన్ని కొనుగోలుకు తదితర ఖర్చులకి శర్మ గారు, నాగిరెడ్డి గారు తలొక రూ. 50 వేలు సహాయం వెంటనే ఏర్పాటు చేసి కార్యాన్ని అమలు చేయటం ప్రారంభించారు.





ఈ సంఘటనలో పల్లెసృజనను అబ్బుర పరచిన విషయమేమిటంటే ఎవరి కథో, ఎవరో చదివి, మనస్ఫూర్తిగా స్పందించి, సమాజ శ్రేయస్సే లక్ష్యంగా అల్ప సమయంలో కార్యోన్ముఖులై సమాజంలో నిర్లక్ష్యం చేయబడ్డ ఒక కళాకారుల సమూహానికి చేయూతనివ్వడానికి ముందుకు రావడం. సమాజంలో స్వార్థం, అత్యాశ ఎక్కువగా కనబడుతున్న ఈ రోజుల్లో ఇలాంటి మంచితనం తేటతెల్లమవడం, కార్యరూపు దాల్చడం ఒక అద్భుత సంఘటన. ఏ పనైన సమాజ శ్రేయస్సుకై నిస్వార్థంగా చేయవచ్చన్న 'పల్లెసృజన' విశ్వాసానికి ఇదొక ప్రత్యక్ష తార్కాణం. "మంచితనం మంచితనాన్ని వెలికి తీస్తుంది" అంటారు. అంటే ఇలాంటి శ్రేష్ఠమైన సహకార నైజము, సామర్థ్యము ప్రజల్లో ఉందని తెలయడమేనేమో!! "సర్వే జనాః సుఖినోభవంతు" అనటానికి ఇంతకంటే మంచి నిదర్శనం ఉంటుందా?

ఏ ప్రభుత్వము వల్ల కాని పని మీ 'పల్లెసృజన' వలన వల్ల సాధ్యపడుతోందని ఆ గ్రామస్తులు అన్నపుడు, పల్లెసృజన పనే అది, అనుకున్నది జరుగుతున్నందుకు మాకూ ఆనందంగానే వుంది. ఇప్పుడు మీరు చేయవలసిందల్లా మంచి కంబళ్ళు, జాడీలను తయారు చేసి మీరు బాగుపడటమే కాకుండా, అంతరించిపోతున్న మీ ఈ నేత పరిశ్రమను పునరుజ్జీవింప చేసినపుడు మేము ఇంకా ఆనందిస్తామన్నారు పల్లెసృజన సభ్యులు.

కంబళ్ళు, జాడీలు కావలసినవారు, ఈ పరిశ్రమకు తమవంతు సహాయం అందించాలనుకున్న వారు శ్రీ నాగిరెడ్డి గారిని ఫోన్ నెం. 9440291039 ద్వారా సంప్రదించ గలరు. ●

**నేను గెలవాలి అని గట్టిగా నిర్ధారించుకుంటే ఎప్పటికీ ఓడిపోవు.**

**ఏదైనా సమస్యకు పరిష్కారం చూపి, ఇతరుల జీవితాలను మెరుగు పరిచి,**
**మీకు బహుమానం సంపాదించి పెట్టగల**
**సాంకేతికపరమైన**
**ఆలోచన ఏదైనా మీవద్ద ఉన్నదా?**

## నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

అహమ్మదాబాద్ సమర్పించు

# ఇగ్నైట్-2017

**పాఠశాల విద్యార్థులకై స్వంత సాంకేతిక ఆలోచన మరియు ఇన్నోవేషన్ల పోటీ**

దరఖాస్తులు ఆగస్టు **31, 2017** వరకు ఆమోదించబడతాయి.

మీయొక్క లేదా ఇతరుల జీవితాలను లేదా పనిని సులభతరం చేసే కొత్త యంత్రాలు/ పరికరాలు లేదా ఇంతకుముందే వున్న వాటినిసాంకేతికపరంగా అభివృద్ధి చేసే పద్ధతులకై వెతుకుతున్నాం.

ప్రత్యేకంగా వున్న ఇన్నోవేటివ్ ఆలోచనలకి, ఇన్నోవేషన్లకి వీలైతే పేటెంట్ పొందటానికి మరియు వ్యాపార అభివృద్ధి అవకాశాలకి సహాయం అందించటమే కాక, సాంకేతిక, ఆర్థిక సహాయం కూడా అందిస్తాం.

మీవద్ద ఏదైనా సృజనాత్మకమైన ఆలోచన ఉన్నట్లయితే వచ్చి పాల్గొనండి.

**దరఖాస్తులు పంపవలసిన / వివరాలకై సంప్రదించ వలసిన చిరనామా :**

**IGNITE - 17**
**National Innovation Foundation**
C/o Gram Bharati, Amrapur,
Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.
Phone: (02764) 261131/32/ 38/ 39, Fax: (079) 26731903,
E-mail : ignite14@nifindia.org, http://nif.org.in/submitidea.php

పల్లెసృజన, 67, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959, సెల్ : 9866 00 1678
**E-mail : president@pallesrujana.org, www.pallesrujana.org**

* మీ దరఖాస్తులలో దయచేసి మీ ఆలోచనలు, ఇన్నోవేషన్లు, చిత్రాలు (డయాగ్రమ్) ఉంటే వాటితోపాటు మీ పూర్తిపేరు, చిరునామా, ఫోన్ నెంబరు, చదువుతున్న తరగతి, పాఠశాల/ కళాశాల పేరుతో పాటు తప్పక వ్రాసి పంపవలెను.

**మనిషికి జీవితంలో కష్టాలు కూడా ఉండాలి. ఎందుకంటే ఆ సమయంలోనే సుఖాలను గురించి ఆలోచిస్తాడు.**

## రైతుల కొరకు రైతులు తయారు చేసిన
# అమ్మకానికి సిద్ధంగా వున్న ఇన్నోవేషన్లు




# వ్యవసాయ వ్యర్థాలను ఎరువుగా మార్చే యంత్రం

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి రెడీ టు సేల్' సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జె. శశిమోహన్

**సమస్య – పరిష్కారం :**

సేంద్రియ వ్యవసాయ విధానంలో 'కంపోస్టు' ఎరువుకున్న ప్రాధాన్యత మరి దేనికీ లేదు. వ్యవసాయ వ్యర్థాలు, ఇళ్ళలోని చెత్తతో కంపోస్టు చేసుకోవచ్చు అని అందరికీ తెలుసు. కాకపోతే దానికి సాధారణంగా 3–4 నెలల సమయం పడుతుంది. ఈ కాల పరిమితిని తగ్గించే యంత్రాలు విదేశాల్లో మాత్రమే లభించేవి. కానీ 'ఉర్మెల్ సింగ్ ధోన్సీ' అనే రాజస్థాన్‌కు చెందిన ఇన్నోవేటర్ ఈ ప్రక్రియని కేవలం 25 నుండి 40 రోజుల లోపలే చేసే పరికరాన్ని కనుగొన్నాడు. అతను చెప్పినదాని ప్రకారం ఈ యంత్రం ద్వారా కంపోస్టు తయారు చేయటానికి టన్నుకు కేవలం 2 రూపాయలు ఖర్చవుతుంది.

సూర్యుడిలా వెలగాలి అనుకుంటే ముందు సూర్యుడిలా కాలడం నేర్చుకో.

**పరికరం :**

చెత్తను తిరగవేయటం యంత్రం సహాయంతో జరుగుతుంది. ఈ యంత్రాన్ని ట్రాక్టర్‌కు అనుసంధానం చేసుకోచవచ్చు. యంత్రంలో భాగంగా ఒక రోటర్ షాఫ్ట్‌కు కొన్ని బ్లేడ్లు అమర్చబడి వుండి ఆ బ్లేడ్లు తిరుగుతూ చెత్తను తునకలు చేస్తూ, తడి కూడా అందజేస్తాయి. ఎండాకాలంలో 5 రోజులకోసారి, చలి కాలంలో 7 రోజులకోసారి చొప్పున 5–6 సార్లు చెత్త కుప్పపైకి ఈ యంత్రాన్ని తోపుకుంటూ వెళ్ళితే చాలు అదే చెత్తను కలిపి నీరు అందించటం వల్ల ఆ చెత్త కంపోస్టుగా తయారవుతుంది.

**సాంకేతిక వివరాలు :**

❀ 400 టన్నుల చెత్తను ఒక గంటలో కలియ గలుపుతుంది.
❀ గంటకు మూడున్న నుంచి 4 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.
❀ 50 హెచ్‌పి ట్రాక్టర్‌కు దీన్ని అనుసంధానం చెయ్యవచ్చు.
❀ రోటర్ 16 అంగుళాల వ్యాసం, 9 అడుగుల పొడవు కలిగి వుండి, 9 బ్లేడ్లు అమర్చబడి వుంటాయి.
❀ క్రోమ్ స్టీల్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన గేర్‌బాక్స్ సహాయంతో వేలకొద్ది టన్నుల వ్యవసాయ వ్యర్థాలను, గృహ వ్యర్థాలను కంపోస్టుగా తయారు చేసుకోచవచ్చు.
❀ రోటర్‌ను క్రిందకు, పైకి కదపటానికి అనువుగా హైడ్రాలిక్ సదుపాయం కలదు.





❀ 2000 లీటర్ల సామర్థ్యమున్న నీటి ట్యాంకు అమర్చబడి వుంటుంది.

**ముఖ్యాంశాలు :**

❀ ఈ యంత్రం సహాయంతో 120 నుండి 150 రోజుల్లో తయారయ్యే కంపోస్టు 25–40 రోజుల్లోనే తయారు చేయవచ్చు.
❀ పేడ కంపోస్టుకన్నా ఈ వర్మి కంపోస్టులో పోషక విలువలు ఎక్కువ.
❀ ఈ పనంతా ఒకేవ్యక్తి చేసుకోవచ్చు.
❀ నిరుద్యోగులకు, ఎక్కువ కంపోస్టు అవసరమైన వారికి ఇది ఎంతో అనువైన యంత్రం.
❀ నలుగురు నిరుద్యోగులు ఈ యంత్రాలను పట్టణాల్లో ఏర్పాటు చేసుకుంటే వారికి ఉపాధి, రైతులకు తక్కువ ధరలో సేంద్రియ ఎరువు అందించటంతో పాటు, పట్టణాలను చెత్త దుర్గంధం నుండి కాపాడి ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చు.

**పురస్కారాలు :**

❀ ఇన్నోవేటర్ 'గుర్మిల్‌సింగ్ ధోన్సీ' కి ఎన్ఐఎఫ్ వారు 2012లో 'ఉత్తమ సాంప్రదాయ జ్ఞానం' బహుమతిని అందజేశారు.

**వివరాలకు సంప్రదించండి:**

Phone: +91 79 26732456/ 2095, Fax : +91 79 26731903
E mail: bd@nifindia.org, web : www.nif.org.in

కష్టాల సారాంశమే విజయం.

# పాలు పితికే యంత్రం



- 'ఎన్.ఐ.ఎఫ్. వారి రెడీ టు సేల్' సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జె. శశిమోహన్

**సమస్య – పరిష్కారం :**

డెయిరీ ఫారంలు, ఎక్కువ పాడిపశువులు వున్న వారికి పశువులనుండి పాలు పితకడం ప్రధాన సమస్య. నేర్పరులైన కూలీలు లభించటం కూడా దుర్లభంగా మారుతోంది. పైగా చేత్తో పితకడం అన్నది ఆరోగ్యకరమైన పద్ధతి కాదు అన్న భావన ప్రబలుతోంది. పాలు పితకటానికి యంత్రాలున్నా, చాలా ఎక్కువ పెట్టుబడి కావాల్సి వస్తోంది. ఈ సమస్యకి పరిష్కారంగా కర్నాటకకు చెందిన 'రాఘవ గౌడ' తక్కువ ఖరీదులో పాలు పితికే యంత్రాన్ని తయారు చేశాడు.

**పరికరం :**

ఇది చేతితో నడిపే విధంగా, యంత్ర సహాయంతో పని చేసే విధంగా రెండు రకాలుగా తయారు చేశాడు. తక్కువ పాడి పశువులున్న వారు కూడా దీనిని కొనుగోలు చేసి ఉపయోగించుకోవచ్చు. దీన్ని ఉపయోగించటం చాలా సులభం. స్త్రీలు కూడా సులభంగా ఉపయోగించుకోవచ్చు.

**సాంకేతిక వివరాలు :**

❀ ఈ యంత్రం తయారీలో మేలురకపు స్టీలు ఉపయోగించబడినది.

❀ 18 కిలోల బరువున్న చేతితో నడిపే ఈ యంత్రం సహాయంతో ఒకసారి, ఒక పశువు నుండి పాలు పితకవచ్చు.



❀ సెమీ ఆటోమేటిక్‌లో కరెంటు లేదా బ్యాటరీతో పని చేసే యంత్రాలు కూడా అందుబాటులో వున్నాయి.

**ముఖ్యాంశాలు :**

❀ ఒక పశువుకు పాలు పితకటానికి కేవలం 4 నుండి 6 నిమిషాలు పడుతుంది.

❀ నిమిషానికి ఒకటిన్నర నుండి 2 లీటర్ల పాలు పితక వచ్చు.

❀ చేత్తో పాలు పితకడం వుండదు కనుక పూర్తిగా ఆరోగ్య ప్రదాయమైనది.

❀ పశువుకు ఎటువంటి హాని కాని, అసౌకర్యం కాని కలగదు.

❀ ఎటువంటి ఖర్చు లేకుండా 8 నుండి 10 సంవత్సరాల






వరకు పని చేస్తుంది.

**పురస్కారాలు :**

❀ 2005లో ఇన్నోవేటర్ రాఘవ గౌడకు ఈ యంత్రం కనిపెట్టినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు నాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం చేతులమీదుగా పురస్కారం అందించడమైనది.

**వివరాలకు సంప్రదించండి:**

**Phone: +91 79 26732456/ 2095, Fax : +91 79 26731903**
**E mail: bd@nifindia.org, web : www.nif.org.in**

# ఎన్.ఐ.ఎఫ్. లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గత 25 యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై ఒక వెబ్‌సైట్ తయారు చేసింది.

ఈ జ్ఞానమంతా వెబ్‌సైట్ www.nifindia.org లో చూడవచ్చు.

అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞాన కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే

**NIF టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 5555**

కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు.

కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది.

**లక్ష్యం లేకపోవటం కన్నా పెద్ద నేరం ఏదీ ఉండదు.**




'మట్టి మనిషి'గా పేరుగాంచిన హైదరాబాద్ లోని ఆల్వాల్ ప్రాంత నివాసి 'చింతల వెంకట రెడ్డి' దాదాపు ఆదర్శ రైతులు అందరికీ చిరపరిచయమైన పేరు. నాలుగు దశాబ్దాలకు పైగా తాను నమ్మిన 'మట్టి'పైననే ఎన్నో ప్రయోగాలు చేసి, యావత్ రైతాంగానికి మట్టి విలువ తెలియజేయాలనే తపనగల 66 సంవత్సరాల ఆదర్శ రైతు చింతల వెంకట రెడ్డి. తన ధ్యాసంతా రైతులు, పంటలు, మట్టి చుట్టూ తిరుగుతునే వుంటాయి.

"పంచ భూతాలలో ఒక్కటైన మట్టి, మనిషికి చేయని మేలంటూ లేదు" అంటాడాయన. హైదరాబాద్ నగర శివార్లలో గల 'కీసరగుట్ట' రహదారిలో 'ఔటర్ రింగ్ రోడ్డు'కు సమీపంలోని "కుందన పల్లి" గ్రామంలో గల వెంకటరెడ్డి వ్యవసాయ భూమిలో ప్రధాన సాగు "ద్రాక్ష". దీంతోపాటు వరి, జొన్న, కూరగాయలు కూడా పండిస్తూ వుంటాడు. ఎన్నో సంవత్సరాలుగా తాను నమ్ముకున్న మట్టిపై అనేక ప్రయోగాలు చేస్తూ సాధించిన విజయాలకు అంతర్జాతీయ స్థాయిలో 'పేటెంట్'ను కూడా పొందాడు. వెంకట రెడ్డి.

**ముఖ్య గమనిక :**

రైతులు నీటిలో మట్టిని కలిపితే తయారయ్యే వండ్రు నీరు స్ప్రే చేయటానికి రాదు, స్ప్రేయర్ నాజిల్‌లలో ఇరుక్కుపోతుంది, మట్టి ఆకులపైన పేరుకుపోవటం వల్ల కిరణజన్య సంయోగ క్రియ జరగదు, మట్టిని స్ప్రే చేయటమేంటనే అపోహలు తొలగిపోవాలంటే క్రింద వివరించినట్లుగా చేయటం వల్ల స్ప్రేయర్ల నాజిల్‌లో మట్టి ఇరుక్కుపోదు, ఆకులపై మట్టి నమూనా కనిపించదు అంటారాయన.

మట్టిలోనుంచి పుట్టే మొక్కలకే ఇన్ని లక్షణాలుంటే,

ఒక్కొక్కప్పుడు బడి మానేసి స్నేహితులతో షికారుకెళ్ళడమే మంచిదేమో. ఎందుకంటే ఎదిగాక అనిపిస్తుంది....
నాకొచ్చిన మార్కులలో ఆనందం లేదు. కానీ నా జ్ఞాపకాలలో ఆనందం ఉంది అని.



మట్టిలో ఎన్ని అద్భుత శక్తి దాగుండాలి? అని ఆలోచించి అవి తెలుసుకోటానికి ఎన్నో రకాల ప్రయోగాలు చేశాడు. తన పొలంలోని అన్ని రకాల పంటలకు మట్టినే ఎరువుగా అందిస్తాడు, చీడ పీడల నివారణకు కూడా మట్టినే పిచికారి చేస్తారాయన!.

సాగుచేస్తున్న మీ పొలంలోనే ఎండాకాలంలో ఒకవైపు మూడు అడుగుల లోతులో ఒక గుంత తీసి ఆ అడుగున వున్న మట్టిని, మరొకచోట పైబాగాన వున్న మట్టిని వేరువేరుగా బాగా ఎండబెట్టి, వర్షానికి తడవకుండా ఒక టార్పాలిన్ కాని, గడ్డిని కాని దానిపై వేసి నిలువ వుంచుకోవాలి. లేదా ఒక గదిలో ఉంచి ఆ మట్టిని కాపాడుకుంటే వర్షాకాలం, చలికాలంలలో పంటలపై వినియోగించుకోవచ్చు. ఆ మట్టిని మీ పంటలపై చీడ పీడలు తీవ్రతంగా వున్నప్పుడు, 5 రోజులకోసారి మీరు దాచి వుంచిన లోపలి మట్టిని 200 లీటర్ల డ్రమ్ములో కేవలం 20 కిలోలు వేసి, బాగా కలియతిప్పి నానబెట్టాలి. అది పూర్తిగా తేరుకున్న తర్వాత పైన తేరుకున్న నీటిని వడబోసి ఎటువంటి పంటలపైన అయినా సరే పిచికారి చేస్తే అన్ని రకాల పురుగులూ నశిస్తాయి అంటాడు వెంకట రెడ్డి. అంతే కాక అడుగున పేరుకున్న మట్టిని తీసి మొక్కల మొదళ్ళలో వేస్తే మంచి ఎరువుగా పనిచేస్తుంది.

అలాగే పంటలు ఏపుగా పెరగాలంటే 200 లీటర్ల డ్రమ్ములో 10 కిలోల లోపలి మట్టి, 10 కిలోల బయటి మట్టిని కలిపి పిచికారి చేస్తే పంటలు ఆరోగ్యంగా, ఏపుగా పెరుగుతాయి అంటరాయన.

**చీడ–పీడలు మట్టితో నశించటానికి కారణం :**

"చీడ పురుగులు ప్రధానంగా పంట మొక్కలలోని ఆకులు, కాండం, ఫలాల లోని రసాన్ని, గుజ్జును తిని బ్రతుకుతాయి. ఈ మట్టిని స్ప్రే చేయటం వల్ల ఆకులపై పిచికారి చేసిన మట్టిని తింటే వాటికి జీర్ణం కాదు. ఎందుకంటే వాటికి కాలేయం ఉండదు. అంతేకాక, మట్టిని పిచికారి చేసినప్పుడు పురుగుల శరీరంపై పడటం వల్ల శ్వాస ప్రక్రియ జరగదు. ఎందుకంటే అవి శరీరంతోనే శ్వాస తీసుకుంటాయి, వాటికి ఊపిరితిత్తులు ఉండవు.

కాబట్టి మట్టి కలిసిన నీటిని పిచికారి చేయటం వలన ఆ నీటిలో మిళితమైన మట్టి అనువులు తినటం వల్ల అవి మట్టిని అరిగించుకోలేక చనిపోవటమో, వేరే ప్రాంతాలకు వలస వెళ్ళిపోవటమో జరుగుతుంది" అంటారు వెంకట రెడ్డి. కాలేయము, ఊపిరి తిత్తులు గల ప్రాణులు (మనుషులు, పశువులు, పక్షులు ఇతరత్రా) మట్టిని కాస్త తిన్నా, దాన్ని అరిగించే శక్తి వుంటుంది. వీటికి ఆ శక్తి లేదు కాబట్టి నశించి పోతాయి అంటారాయన. పురుగులకు ఊపిరితిత్తులు, కాళేయం ఉండవన్న విషయాన్ని ఆయన ఇంటర్‌నెట్ సహాయంతో తెలుసుకున్నానంటాడాయన.

పంటలు ఆకర్షణీయంగా, పచ్చదనంతో కళకళ లాడాలంటే మట్టితో పాటు 2 కిలోల ఆవుపేడ, 5 లీటర్ల మూత్రంలను కలుపుకుని పిచికారి చేస్తే మంచి ఫలితాలు ఉంటాయి. అయితే చీడపీడలకు పిచికారి చేసే మట్టిలో



**విద్యార్థులలో ఉండాల్సిన ముఖ్య లక్షణం ప్రశ్నించటం. వాళ్ళకా అవకాశమివ్వండి.**



వీటిని కలపవద్దు అంటారాయన.

ప్రతి రైతు శారీరక శ్రమను ఆనందంగా అనుభవిస్తాడు. ఇలా మట్టి పిచికారి చేయటటం వల్ల ఎటువంటి నష్టం లేదు. పోతే శారీరక శ్రమ మాత్రమే..... ప్రయోగించి చూడండి, అద్భుతాలు మీ కళ్ళెదుటే సాక్షాత్కారమౌతాయి అంటారాయన.

**మట్టిని పిచికారి చేయటం వల్ల కలిగే లాభాలు :**

మట్టిని పిచికారి చేయటం వల్ల మూడు నుండి ఐదు రోజుల్లో మొక్కల ఎదుగుదలలో గమనించదగ్గ మార్పుతో పాటు, వాటిని ఆశించిన చీడ పీడలు గణనీయంగా నశించి పోతాయి. జనవరి నుంచి జూన్ ఆఖరు వరకు పంటలలో ఎదుగుదల బాగా కనిపిస్తుంది. జూన్ తర్వాత వాతావరణం చల్లబడుతుంది. కాబట్టి ఆ వాతావరణానికి తగ్గట్టుగానే ఎదుగుదల కూడా కాస్త నెమ్మదిస్తుంది. ఈ మట్టి ద్రావణంతో పాటు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను కూడా అవలంభించ వచ్చు. "ఈ ప్రయోగం వల్ల ఆర్థికంగా ఏవిధమైన నష్టమూ లేదు, ప్రయోగించి ఫలితం చూడండి. ఎలాంటి ఫలితం రాలేదనుకోండి మీకు ఒనగూరే నష్టమేమీ లేదు కదా కాస్త శరీర శ్రమ తప్ప" అంటారాయన. ఈ ఫలితాలను మీరు అనుభవిస్తే మీఅంతట మీరే మార్పును కోరుకుంటారు. ప్రస్తుతం దేశాన్ని పీడిస్తున్న రోగాల సమస్యకు ఆహార కాలుష్యమే ప్రధాన కారణం. పురుగు మందులు కొని ఉపయోగించి, మీరు నష్టపోవడంతో పాటు, సమాజానికి కూడా నష్టం చేకూర్చుతున్నామన్న భావన మీలో తప్పకుండా మెదులుతుంది. ఈ రకమైన వ్యవసాయం చేయటం వల్ల ఆరోగ్యకరమైన సమాజాన్ని అందించటంలో మనమూ పాత్రధారులమే అన్న భావన మీలో మెదిలితే చాలు, అదే అనంతమైన ఆనందం అంటారు చింతల వెంకటరెడ్డి.

అంతర్జాతీయ స్థాయిలో పేటెంటు పొందింది కేవలం "ఈ జ్ఞానం భారత దేశానికి చెందినది" అని తెలియజేయటానికే తప్ప మరేదో లాభాలను ఆర్జించి కాదు అంటారాయన. నేను అది కూడా చేయకుంటే 'భవిష్యత్తులో మట్టిపై హక్కులు మావి అని అభివృద్ధి చెందిన దేశాలు వాదిస్తాయేమో' అంటారాయన.

**మట్టిని పిచికారికి తయారు చేసే విధానం :**

ఇంతకుముందు చెప్పినట్లు మీరు సేకరించి భద్రపరచిన లోపలి మట్టిని ఒక 200 లీటర్ల డ్రమ్ములో నీరు తీసుకుని అందులో 20-30 కిలోల మట్టిని కలిపి బాగా కలియ తిప్పాలి. ఈ ఒంద్రు నీరు బాగా తేరే వరకు వేచి వుండాలి. మట్టిలోని బరువు మట్టి అంతా అడుగుకు



**దేశంలో చాలా తెలివైన వారు పాఠశాల గదుల్లో చివరి బెంచీలో కూర్చువారై ఉండొచ్చు.**

చేరుకున్న తర్వాత, పైన తేరిన నీటిని వడకట్టి, స్ప్రేయర్‌లో వేసుకుని పంటలపై పిచికారి చేయాలి.

చీడల ప్రభావం అంతగా లేని కూరగాయల పంటలపై లోపలి మట్టి (1) : పై మట్టి (3) పాళ్ళు కలుపుకుని పిచికారి చేస్తే సరిపోతుంది. చీడ పీడలు ఎక్కువగా వుండే ఆ నిష్పత్తి 3 :1 గా చేసుకుని పిచికారి చేస్తే చీడలు సమర్థవంతంగా నియంత్రించ బడతాయి అన్నారు చింతల వెంకట రెడ్డి. ఈ నీటిని పిచికారి చేసిన 3 నుంచి 5 రోజుల లోపలే ఫలితం కనపిస్తుంది అంటారాయన.


వెంకట రెడ్డి గారి మట్టి వ్యవసాయాన్ని ఇప్పటికే వినియోగిస్తున్న రైతుల మనోభావాలను తెలుసుకుందాం.....

**1. జె. రామిరెడ్డి, షంషాబాద్, హైదరాబాద్ (ఫోన్ : 77150039) :**

ఆంధ్రప్రదేశ్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌లో రీజనల్ మేనేజర్‌గా పని చేసి రిటైరైన నేను ఇటీవలే షంషాబాద్‌లో కొంత పొలం తీసుకున్నాను. "సమాజానికి రసాయనాలు లేని కూరగాయలు అందించాలన్న తపనతో వ్యవసాయం మొదలు పెట్టాను. నేను వేసిన కూరగాయలలో 'వంకాయ' పంటపై చింతల వెంకట రెడ్డి గారి 'మట్టి' పిచికారి చేసే పద్ధతిని వినియోగించి చూద్దామని ప్రారంభించాను. కూరగాయలలో ఎక్కువ భాగం చీడ పీడలకు గురయ్యేది వంకాయ సాగుబడి. అందుకే దానిపైనే 'మట్టి' పద్ధతిని ప్రయోగించాను. మా పొలం చుట్టూ వున్న తోటి రైతులు కూడా ఆశ్చర్య పోయే విధంగా ఎటువంటి పురుగులు, పుచ్చులు లేకుండా నా వంకాయ పంట దిగుబడి వస్తోంది. తోటి రైతులు కారణమేంటని అడిగితే 'కేవలం మట్టి స్ప్రే చేశాను, పురుగులన్నీ "మట్టికొకుట్టకు పోయాయి" అన్నాను. ఒకటిన్నర ఎకరాల్లో వంగ తోట సాగు చేస్తున్నాను. గత 5 నెలలుగా వంకాయలను మార్కెట్లో విక్రయిస్తున్నాను. సరాసరిన 15 రోజులలో రోజుకు 450 కిలోల ప్రకారం కిలో రూ. 4-50 రూపాయల చొప్పున హెూల్‌సేల్ మార్కెట్లో విక్రయిస్తున్నాను. ఏమాత్రం పుచ్చులు లేని నా వంకాయలకు మంచి పేరు రావటంతో పాటు, చుట్టు ప్రక్కల రైతులు కూడా పుచ్చులు లేకుండా వంకాయ పండిస్తున్న నా పొలానికి వచ్చి సందర్శించడం నాకు ఎంతో ఆనందంగా వుంది. చింతల వెంకట రెడ్డి గారికి ధన్యవాదములు తెలియజేయటం నా విధి." అన్నారు రామిరెడ్డి.

**2. జగదీష్, పట్లూరు గ్రా, మర్పల్లి మండలం, వికారాబాద్**





నీవు నీ భవిష్యత్తుని మార్చుకోలేవు. కానీ నీ అలవాట్లను మార్చుకోగలవు. మారిన నీ అలవాట్లే నీ భవిష్యత్తుని మారుస్తాయి.



జిల్లా, ఫోన్ : 80088 61961 :

కూరగాయలు, శనగ, ప్రత్తి పంటలు పండించే జగదీష్, వెంకటరెడ్డి సూచించిన 'మట్టి పిచికారి' గురించి తెలుసుకుని ఆయన సలహాతో తాను మొదట శనగ పంటపై కేవలం రెండుసార్లు పిచికారి చేశాడు. పంటపై ఎలాంటి చీడ, పీడలు రాలేదు సరికదా, దిగుబడి కూడా అధికంగా వచ్చింది. మొదటి స్ప్రే చేసిన నాలుగు రోజుల తర్వాత 90 శాతం పురుగులు నశించి పోయాయి, వెంకటరెడ్డి గారి సలహాతో ఒక వారం తర్వాత మళ్ళీ స్ప్రే చేయగా 100 శాతం పురుగులు నశించడం, మంచి దిగుబడి సాధించడం జరిగింది. అంతే కాక శనగ పంట పొలం గట్టు చుట్టూ వేసిన 'తెల్ల కుసుమ' పంటపై కూడా ఎటువంటి ప్రభావం కన్పించక పోవటం తననే కాదు, గ్రామంలోని ప్రతి ఒక్కరినీ ఆశ్చర్యానికి గురి చేసిందన్నాడు. మామూలుగా తెల్ల కుసుమకు పేనుబంక లాంటి తెగులు తప్పకుండా సోకి, విపరీతమైన పంట నష్టం జరుగుతుంది. ఈ మట్టిని పిచికారి చేసిన 5 నుండి 7 రోజులలోనే ఫలితం కనిపిస్తుందని అంటారు జగదీష్.

తన శనగ పంటపై ఈ ప్రయోగం విజయవంతం కావటంతో ప్రత్తి, కంది, బంగాళా దుంప, టమోట పైర్లపై ఇప్పుడు పూర్తి నమ్మకంతో వినియోగిస్తున్నానని, ఈ పద్ధతి వల్ల తనకు వేలాది రూపాయల పురుగు మందు ఖర్చును మిగిల్చిన చింతల వెంకట రెడ్డి గారికి 'పల్లెసృజన' ద్వారా నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నాడు జగదీష్.

**3. సైదులు, పెదవీడు గ్రా., మటంపల్లి మం., సూర్యాపేట జిల్లా, ఫోన్ : 98663 58499 :**

ఈ రైతుకు చింతల వెంకటరెడ్డి గారి 'మట్టి స్ప్రే' చేసే పద్ధతి ఒక నెల క్రితమే తెలిసింది. అతను అప్పటికే కషాయాలు, జీవామృతంలతో సేంద్రియ వ్యవసాయం చేస్తూ వుండేవాడు. వాటితో పాటు మట్టిని కూడా స్ప్రే చేయటం మొదలు పెట్టాడు. గతంలో కన్నా మట్టి స్ప్రే చేసిన తర్వాత పంటలలో చాలా తేడాను గమనించి, ఇటీవలే నాటిన తెల్ల వంకాయ పంటపై కేవలం 'మట్టి' నే స్ప్రే చేయాలని అని ఇప్పటికి నాలుగుసార్లు స్ప్రే చేయగా పంటను ఆశించిన పచ్చ, తెల్లదోమ, కాండం తొలిచే పురుగులు 60 శాతానికి పైగా నశించాయి. అయితే తాను వంగ చెట్లలో మంచి



**నేర్చుకోవటం వల్ల సృజనాత్మకత వస్తుంది, సృజనాత్మకత ఆలోచనలకి దారి తీస్తుంది, ఆలోచనలు జ్ఞానాన్నిస్తాయి, జ్ఞానం మిమ్మలను గొప్పవాళ్ళను చేస్తుంది.**



ఎదుగుదల, పూత ఎక్కువగా రావటం గమనించాను అంటున్నాడు. మరో పదిహేను రోజుల్లో వంకాయలు కోతకు వస్తాయని అంటున్నాడు. సేంద్రియ వ్యవసాయ పద్ధతిలో సాగు చేసినా కషాయాలు చేసుకోవటానికి కొంత ఖర్చు, పని వుంటుంది కానీ, ఈ మట్టి వ్యవసాయంలో స్ప్రే చేయటం తప్ప ఎటువంటి ఖర్చు లేదని, ఇది తప్పకుండా విజయవంతంగా పని చేస్తుందన్న నమ్మకం తనకిప్పటికే ఏర్పడిందని అంటున్నాడు సైదులు.

**4. గిరీష్, అగలి మండలం, అనంతపురం జిల్లా, ఫోన్ : 93791 70355/ 8073245976 :**

గిరీష్ అనంతపురం జిల్లాలోని తన స్వగ్రామం గురుగుంటలోను, అగలి మండల కేంద్రంలోను వ్యవసాయం చేసుకుంటూ వుంటాడు. ఆయనకు ఇటీవలే చింతల వెంకటరెడ్డి గారి 'మట్టి స్ప్రే పద్ధతి' గురించి తెలిసింది. తన పంటలపై ప్రయోగించి చూశాడు. తాను రసాయన మందులు వాడటం కన్నా, మట్టిని స్ప్రే చేయటం వల్లనే ఎక్కువగా ఫలితం కనిపించిందని అంటున్నాడు. తన స్వగ్రామంలోని గురుగుంటలో గల 'కనకాబరం' పూల తోటలో ప్రత్యేకంగా ఈ పద్ధతిని అమలు చేసి చూశాడు. పొలంలో ఒకవైపు చాలా పలుచగా, బలహీనంగా వున్న మొక్కలపై ఎక్కువసార్లు మట్టిని పిచికారి చేయగా ఆ చెట్లు మిగతా చెట్లతో సమానంగా కేవలం ఒక నెల రోజుల్లోనే ఎదిగాయని అంటున్నాడు. ఇప్పుడు మొత్తం కనకాంబరం చెట్లకు కేవలం మట్టినే స్ప్రే చేస్తున్నానని, పంట ఎదుగుదలతో పాటు, దిగుబడి కూడా అద్భుతంగా ఉందని అంటున్నాడు. చింతల వెంకటరెడ్డి గారు మాకున్న చింతలన్నింటిని తీర్చి, అస్సలు ఖర్చే లేని వ్యవసాయం చేసుకునే పద్ధతిని చూపించడం మాకు దేవుడిచ్చిన వరంగా భావిస్తున్నాను అన్నారు. ఇకపై తమ పంటలన్నింటిపైనా మట్టి తప్ప వేరే పురుగు మందులు పిచికారి చేయదలచుకోలేదని అంటున్నాడు గిరీష్.



**5. ప్రసాద్, కార్యదర్శి, ఏకలవ్య ఫౌండేషన్, హైదరాబాద్ :**

సేంద్రియ వ్యవసాయం, వ్యవసాయంలో స్వయం సమృద్ధి కొరకు పాటుపడే స్వచ్ఛంద సంస్థ 'ఏకలవ్య ఫౌండేషన్' ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ, చింతల వెంకటరెడ్డి గారి ఈ విధానాన్ని మా సంస్థ ద్వారా రైతులలో విస్తృత ప్రచారం చేసి వినియోగింప జేశాము. ఈ పద్ధతిని వాడిన రైతుల నుండి కూడా సానుకూలమైన స్పందన లభిస్తోంది. ఎటువంటి ఖర్చు లేకుండా మొక్కల ఎదుగుదల, క్రిమి, కీటకాలను నియంత్రిపంజేసే ఈ మట్టి వ్యవసాయం రైతాంగం మున్ముందు ఇంకా పెద్దయెత్తున ఆచరిస్తారని విశ్వసిస్తున్నాము.

ఎంతో సులభమైనది, ఖర్చు లేని ఈ వ్యవసాయ విధానాన్ని తెలుగు రైతాంగం తమ పంటలపై ప్రయోగాత్మకంగా ఉపయోగించుకుని వ్యవసాయ ఖర్చులను గణనీయంగా తగ్గించుకుంటారని 'పల్లెసృజన' అభిప్రాయ పడుతున్నది. ఈ మట్టిని పంటలపై వినియోగించే పద్ధతులకు సంబంధించిన మీ అనుమానాలు నివృత్తి చేసుకోవటానికి, పూర్తి వివరాలకు తెలుసుకోవటానికి సంప్రదించండి..... ●

**చింతల వెంకటరెడ్డి ఫోన్ నెం.**
**9866883336/ 9908964648**

**మీ కలలను సాకారం చేసుకోవాలంటే మీరు ముందు కలలు కనాలి.**

గుర్తింపు

# ఎన్.ఐ.ఎఫ్. వారి 9వ జాతీయ ద్వైవార్షిక పోటీలలో తెలుగు వారికి

## రాష్ట్రపతి పురస్కారం



'పల్లెసృజన' పాఠకులకు సుపరిచితుడైన సంగారెడ్డి జిల్లా, కంగ్టి మండలం, సుక్కలతీర్థ గ్రామానికి చెందిన కె. పాండురంగారావు అనే ఒక గ్రామీణ ఇన్నోవేటర్ తనకున్న పరిజ్ఞానంతో తాను అనుభవించిన గ్రామీణ ప్రాంతాల్లోని టైరు పంచర్ సమస్యకు పరిష్కారంగా కనుగొన్న ఒక రసాయనం నింపిన ట్యూబును ఉపయోగిస్తే ఇక టైరు పంచరు అయిన మరుక్షణం దానంతట అదే 'సీల్' అయిపోయి ప్రయాణం మామూలుగా కొనసాగుతుంది. పాండురంగారావు కనిపెట్టిన ఈ పద్ధతికి నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ వారి '9వ ద్వైవార్షిక పోటీల'లో ప్రయాణ విభాగం తరుపున జాతీయ స్థాయిలో 3వబహుమతికి ఎంపిక చేయటంతో 4 మార్చి, 2017న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి శ్రీ ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడమైనది.

## సృష్టి సన్మాన్ పురస్కారాలు



జట్టు ఆశ్రమ సంస్థాపకులైన శ్రీ డొల్లు పరి నాయుడు గారి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలతో ప్రేరణ పొంది 2004వ సంవత్సరంలో ప్రభుత్వోద్యోగం వదిలిపెట్టి ఆశ్రమ వాసిగా మారిపోయారు. స్వయంగా 'సోదరి నివేదిత సేవా సంస్థ', 'శ్రీరజనీ రాజ కళా క్షేత్రం' లను స్థాపించి, గ్రామీణ అనాథ బాల బాలికలకు చదువుతో పాటు నూతన నృత్య పద్ధతులు నేర్పిస్తూ, వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తున్నారు. వీరి నిస్వార్థ సేవలను గుర్తించిన 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' వారు 5 మార్చి, 2017న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 'సృష్టి సన్మాన్' పురస్కారంతో సత్కరించారు.





ఇంతకు ముందే 'పల్లెసృజన' పత్రికల ద్వారా పాఠకులకి పరిచయం చేయబడ్డ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, విశాఖపట్టణం జిల్లా, ఆనందాపురం మండలంలోని 'తర్లవాడ' గ్రామానికి చెందిన "శ్రీ కొంగర రమేష్" సృజనాత్మక రైతు, హెూమియోపతి వైద్యుడు కూడా. మిరప, మామిడి లాంటి ఎన్నో కొత్త రకాల విత్తనాలను అభివృద్ధి చేశారు. అంతే కాక రమేష్ తన ప్రాంత రైతులకు ఉచితంగా సేంద్రియ వ్యవసాయ పద్ధతులను తెలియ జేస్తూ వుంటారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం సౌజన్యంతో రూపొందించిన సేంద్రియ సస్యరక్షణ పద్ధతులను కోస్తా ఆంధ్ర ప్రాంతంలో విరివిగా ప్రాచుర్యం కల్పించి ఉపయోగిస్తుంటారు. అన్నిటికన్నా ముఖ్యం ఈయన హెూమియోపతి వైద్యాన్ని ఉచితంగా ఆ ప్రాంత ప్రజానీకానికి అందిస్తూ వుంటారు. ప్రజలకే కాదు, పశు పక్ష్యాదులకు కూడా వైద్యాన్ని అందిస్తూ వుంటారు. ఈయన అందిస్తున్న నిస్వార్థ సేవలను గుర్తించిన 'నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్' వారు 5 మార్చి, 2017న ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో 'సృష్టి సన్మాన్' పురస్కారంతో సత్కరించారు.

ఈ ముగ్గురికి జాతీయ స్థాయిలో గుర్తింపు రావడం 'పల్లెసృజన' ఎంతో ఆనంద దాయకం.




- జె. శశిమోహన్

యాత్రీకులు, ప్రత్యేకించి సురేంద్ర, లక్ష్మి, సంతోష్ కుమార్, ఈశ్వర్, శివ ల అభిప్రాయాలు.

మొదటిసారి యాత్రలో పాల్గొన్న వారి మనసుల్లో యాత్ర ప్రారంభానికి ముందు వున్న ఆలోచనలు..... ఈ ప్రయోగం ఈవిధంగానే చేయాలా?..... దీనివల్ల లాభం ఏమిటి?.... మూడు రోజులు మారుమూల పల్లెటూళ్ళలో, అడవుల్లో తిరిగినంత మాత్రాన జ్ఞానం వచ్చేస్తుందా?.... సేవ చేయాలనుకుంటే ఇంకా మార్గాలున్నాయి కదా?.... ఫలితం ఎలా వుంటుందో తెలియకుండా, నలుగురితోపాటు పోవాల్సిందేనా?.... లాంటి ఆలోచనలు ఉండివుంటాయి. ఉంటాయి ఏంటి, ఉన్నాయి.

తెలంగాణ రాష్ట్రంలోని భూపాలపల్లి జిల్లాలోని చిన్నబోయినపల్లి నుండి పసర గ్రామాల మధ్య జరిగిన 22వ చిన్నశోధయాత్రలో పాల్గొన్న యాత్రీకుల అనుభవాలు, మనోభావాలు ఈ క్రిందివిధంగా క్రోడీకరించడమైనది. ....

❀ యాత్ర ప్రారంభానికి ముందే తోటి యాత్రీకుల పరిచయాలు చేసుకున్నపుడే యాత్ర ప్రత్యేకత తెలిసింది. ఎందుకంటే మాలో విద్యార్థులు, అధ్యాపకులు, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఎన్‌జిఓల తరుపున ఔత్సాహికులు, ఆర్కిటెక్ట్‌లు, వ్యాపారస్తులు, ఇన్నోవేటర్లు...... మొదలైన వారిని ఆకర్షించిందంటే నిజంగా చిన్నశోధ యాత్రలు చాలా ప్రత్యేకమైనవి.

❀ యాత్ర ప్రారంభంలోనే బ్రిగేడియర్ గణేశం గారు నలుగురు గురువుల గురించి చెప్పారు. ఒకటి 'ప్రకృతి', రెండు 'తోటి యాత్రీకులు', మూడు 'గ్రామస్తులు', నాలుగవ గురువు 'యాత్రీకుడు'. అప్పుడే అర్థమైంది తనతో ప్రారంభమై సమాజాన్ని కలుపుకొని ప్రకృతిని అర్థం చేసుకోవడం ఈ యాత్ర యొక్క ప్రధాన ఉద్దేశ్యమని.

❀ యాత్రలో ప్రధానాంశం బడి పిల్లలను కలుసుకొని వారికి గ్రామస్థాయిలో పెద్దగా చదువుకోని సామాన్య వ్యక్తుల



**కలలు అనేవి నిద్రలో వచ్చేవి కాదు. కలలు అనేవి మీకు నిద్ర లేకుండా చేసేవి.**



అసామాన్య ఇన్నోవేషన్ల గురించి చెప్పి, వారిలో శాస్త్రీయ దృక్పథం పెంచి, వారి చుట్టూ ఉన్న సమస్యలు వారే పరిష్కరించుకోవాలి అన్న ఆలోచనని వికసింపజేయటం. చిన్న పిల్లలు వారివారి అద్భుతమైన ఆలోచనలను చెప్తూ వుంటే వారి తెలివితేటలకి అబ్బుర పడటమే కాక, యాత్రలో ఈ అంశం విషయంలో కృతకృత్యులం అయ్యామనే అనిపించింది.

❀ యాత్రలో అనేక గ్రామస్థాయి ఇన్నోవేషన్లను గురించి తెలుసుకుంటూ అవి ఆవిష్కరించటానికి ఆ ఇన్నోవేటర్లు కేవలం తమకు అందుబాటులో వున్న వస్తువులను ఉపయోగించి, అనేక కష్ట నష్టాలకి ఓర్చి, ఓర్పుగా, నేర్పుగా సమస్యలకి ఏవిధంగా పరిష్కారం కనుగొన్నారో వించే 'ఔరా !' అనిపించింది.

❀ 'పల్లెసృజన' సంస్థ ద్వారా ఇటువంటి ఇన్నోవేటర్లకు జాతీయ స్థాయిలో గుర్తింపు, దేశ రాష్ట్రపతి గారి భవనంలో అతిథులుగా ఉండటం, 'పద్మశ్రీ' పురస్కారాలు కూడా రావటం, అనేక ప్రాంతీయ, రాష్ట్రీయ, జాతీయ స్థాయి ప్రదర్శనలలో పాల్గొనే అవకాశమే కాక, తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు సంపాదించుకోవటం గురించి తెలుసుకున్నపుడు 'పల్లెసృజన' ఎంత ఉత్కృష్టమైన పని చేస్తుందో కదా! అనిపించింది.

❀ పట్టణాలలో ఉండేవాళ్ళు మూడు రోజులు అడవి బాటలో ప్రయాణం చేస్తూ వేరువేరు గ్రామాలను దర్శిస్తూ, అనేకమంది గ్రామస్తులను పరిచయం చేసుకుంటూ, వారి జీవన శైలిని గురించి తెలుసుకుంటూ వుంటే ప్రపంచంలోని అందరికీ అన్నం పెట్టే రైతు తాను ఎటువంటి జీవితం గడుపుదున్నాడో పూర్తి అవగాహన కలిగింది.

❀ ప్రతి ఊళ్ళో ఊరి పెద్దలను, వృద్ధులను కలుసుకొని వారితో మాట్లాడుతూ వుంటే వారికి తర తర్లా నుంచి వస్తున్న ఎన్నో అద్భుతమైన ఆచార వ్యవహారాలు, జ్ఞాన సంపద గురించి తెలుసుకుంటూ ఆ సాంప్రదాయ జ్ఞానాన్ని భావి తరాలకు తెలియజేయ వలసిన బాధ్యత మనదే కదా అనిపించింది. ఆ పెద్దలకి వినమ్రంగా నమస్కరించి, వారిని ఇతోధికంగా సత్కరించి మా కృతజ్ఞతలు తెలియజేసు కున్నాం.

❀ ఏమీ తెలియని పల్లెటూరి వాళ్ళు అన్న భావానతో వుండి, వాళ్ళల్లోని కొందరే తయారు చేసిన అనేక ఇన్నోవేషన్లను గురించి చెపుతూ వుంటే, వారిలోని కుతూహలం, వారి సమస్యలకి వారివద్ద వున్న పరిష్కార మార్గాలు చెప్తూ వుంటే పట్టణాలలో కన్నా, వీరిదగ్గరే ఎక్కువ జ్ఞానం ఉందని తెలిసింది.



**జీవితము - కాలము ప్రపంచంలో ఉత్తమమైన గురువులు.**
**జీవితం కాలాన్ని ఎలా సద్వినియోగం చెయ్యాలో చెప్తుంది. కాలం జీవితంలోని విలువలను నేర్పుతుంది.**

❀ ప్రకృతితో మమేకమై జీవించటం, మనకి కావలసిన అన్నీ ఇస్తున్న ప్రకృతిని కాపాడుకోవటం, కాపాడుకోకపోతే మొత్తం మానవాళి మనగడకే ముప్పు అని తెలుసుకోవాలి, నలుగురికీ తెలియజేయాలి. ఈ క్రమంలో మాకు తారసపడ్డ ప్రతి గ్రామంలో చాలామంది పెద్దలకి, పిన్నలకి కూడా ఎన్నో రకాల చెట్లు, చేమల పూర్తి వివరాలు తెలిసి ఉండడం ఎంతో ఆనందం కలిగించింది. కాకపోతే ఇది ముందు తరాల వరకు అందజేసే ప్రయత్నాలు చేయడం ప్రారంభించాలి.

❀ ఈ యాత్రలో గ్రామీణ ఇన్నోవేషన్లను కనుగొనటం ఒక భాగమైతే ఆ తర్వాత దాన్ని అభివృద్ధి చేయటం, ఆమోదయోగ్యంగా చేయటం, అవసరమైన పేటెంట్లు ఇప్పించటం ఎంత కష్టతరమో తెలిసింది. ఈ సందర్భంలో గణేశం గారు దేశ రక్షణకి సంబంధించిన ఒక ఇన్నోవేషన్‌ను పేటెంట్ చేయటానికి తానెంత శ్రమ పడవలసిందో చెప్పినపుడు 'ఔనా?' అనిపించింది. దేశానికి అతి ముఖ్యమైన ఒక ఇన్నోవేషన్‌ను పేటెంట్ చేయటానికే ఇంత కష్టపడవలసి వచ్చిందే, మరి మారుమూల గ్రామంలో ఏమీ తెలియని, ఏ ఆధారమూ లేని వ్యక్తి ఒక ఇన్నోవేషన్‌ను పేటెంట్ చేయటం ఎంత కష్టతరమైన పని!. అయినా అనేక మందికి పేటెంట్లు ఇప్పించిన 'పల్లెసృజన' కృషి అభినందనీయం.

❀ ఊరు చేరటానికి సరైన మార్గాలు కూడా లేని ఊళ్ళను దర్శించటం, అటువంటి ఊళ్ళలో కూడా ఆ గ్రామస్తులకి వున్న ఉత్సాహము, జ్ఞానము, ఎటువంటి సమస్యనైనా పరిష్కరించవచ్చు అన్న ధైర్యము చూస్తే ముచ్చటేసింది.

❀ నలుగురితో మాట్లాడుతూ లేదా ఇతరులు చెప్పేది






వింటూ నడిచేకన్నా, నిశ్శబ్దంగా నడుస్తూ వున్నపుడు కూడా ఎన్నో విషయాలు తెలుసుకోవచ్చును అనిపించింది. బహుశా గణేశం గారు చెప్పిన నాలుగో గురువు 'మనకు మనమే నేమో'.

❀ ఏ సదుపాయాలు లేని పాఠశాలల్లో నిద్ర చేస్తూ, చెట్లక్రింద భోజనం చేస్తున్నా, ఆ ఏర్పాట్లు చేసిన 'పల్లెసృజన' వాలంటీర్ల కృషి ఎంత గొప్పదో తెలిసింది.

❀ సిమెంటు, తారు రోడ్లమీద నడిచేకన్నా, కచ్చా, మట్టి రోడ్లమీద నడవటం ఒక కొత్త అనుభవం.

యాత్ర ప్రారంభానికి ముందు ఎన్నో అనుమానాల తో, ఆలోచనలతో బయల్దేరిన చాలామంది యాత్ర పూర్తయ్యే సరికి మళ్ళీ యాత్ర ఎప్పుడు ఉంటుంది? ఈసారి మేమే కాదు, మా మిత్రులనీ, తెలిసిన వాళ్ళని కూడా తీసుకుని వస్తాం. కారణం ఈ యాత్రల వలన స్వంతంగా వ్యక్తిత్వ వికాసమే కాకుండా, సమాజం పట్ల అవగాహన, ప్రకృతి పట్ల మన బాధ్యత, మనం ఎలాంటి వారమయినా ఇతరులకి ఏదో విధంగానైనా సేవ చేయవచ్చునన్న భావన కలగటమే. ●

## గ్రామీణ సృజనా శక్తికి వేదిక పల్లెసృజన

'పల్లెసృజన' ఒక వేదికగా ఉపయోగ పడాలంటే మీరు మీ సమస్యలను, ఆలోచనలను, జ్ఞాన సంపదను సంకోచించకుండా మాతో పంచుకోండి. ఎంత చిన్న ఆలోచన అయినా సరే మేము ఆహ్వానిస్తాం. ప్రతి సంచికలో ఉత్తమ ఎంట్రీకి ఉచిత వార్షిక సభ్యత్వం ఇవ్వబడుతుంది. మీ సమస్యలను "పల్లెసృజన"లో ప్రచురిస్తాం. వాటికి పాఠకులు సమాధానాలు పంపితే వాటిని కూడా పత్రికలో ప్రచురిస్తాం. మీరంతా సహకరించి ఈ గ్రామీణ సృజనా శక్తిని వెలుగుదారుల వేదిక అయిన 'పల్లెసృజన'తో పంచుకుని మీ జ్ఞానం మీతోనే అంతరించి పోకుండా, దానివల్ల ఎంతోమంది రైతాంగం ఉపయోగించుకునేలా చేస్తారని ఆశిస్తున్నాం.

**అపజయం అనే రోగాన్ని చంపే ఉత్తమమైన ఔషధం నమ్మకం మరియు శ్రమించి పని చేయటం.**

## 'పల్లెసృజన' సౌజన్యంతో మర్రి లక్ష్మణ్ రెడ్డి ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ టెక్నాలజీలో

# గ్రాస్‌రూట్ ఇన్నోవేషన్ ఎక్స్‌పో



మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తెలంగాణ ప్రాంతంలో వున్న పేరొందిన విద్యాసంస్థల్లో ఒకటి. అది ఎల్లప్పుడూ ఇన్నోవేషన్లలో నవీన పద్ధతులు, వ్యాపార దృక్పథం, సాంకేతికంగా అత్యాధునిక విద్యను అందించటానికి సర్వదా ప్రయత్నిస్తూ వుంటుంది. ఈ నేపథ్యంలో సంస్థ 'ఎపిక్స్' కార్యక్రమాన్ని ప్రారంభించింది.



దీనిలో భాగంగా విద్యార్థులు ఇంజనీరింగ్ సంబంధిత సమస్యల పరిష్కారాలను స్వయంగా డిజైన్ చేసి సమాజ సేవలో తమ భాగంగా అందిస్తూ వుంటారు. దీనికి సంబంధించి 28 ఫిబ్రవరి, 2017 నాడు 'గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్ ఎక్స్‌పో' ఏర్పాటు చేయటం జరిగింది.

ఈ ప్రదర్శనకి 'పల్లెసృజన' వ్యవస్థాపక అధ్యక్షులు బ్రిగేడియర్ గణేశం గారు, ఇన్నోవేటర్ పద్మశ్రీ చింతకింది మల్లేశం హాజరయ్యారు. ఈ ప్రదర్శనలో వ్యవసాయానికి, గ్రామీణ ఉపాధి, పశువుల మందులు, మనుషుల ఆరోగ్యానికి సంబంధించిన, పర్యావరణాన్ని రక్షించే పరికరాలు రూపొందించిన సుమారు 20 మంది గ్రామీణ స్థాయి ఇన్నోవేటర్లు హాజరైనారు. ప్రదర్శనకి 650 మంది విద్యార్థులు ప్రవేశ రుసుము చెల్లించి మరీ హాజరయ్యారు.

"పల్లెసృజన ఆధ్వర్యంలో నిర్వహింపబడే ఇలాంటి ప్రదర్శనలు ఇంజనీరింగ్ విద్యార్థులు, గ్రామీణ ఇన్నోవేటర్లను సంధానం చేస్తాయి. ఇలాంటి ప్రదర్శనల వల్ల విద్యార్థులు సమస్యలను ఎలా పరిష్కరించాలో ప్రత్యక్షంగా, ప్రయోగాత్మకంగా చూస్తారు. ఇన్నోవేటర్‌ను నేరుగా కలుసుకోవటం ద్వారా సమస్య పరిష్కారం గురించిన విజ్ఞానం పెంపొందటం

**నీవు క్రితంసారి చేసిన తప్పే నీకు మంచి పాఠం నేర్పుతుంది.**

తో పాటు సమస్య పరిష్కారం పట్ల అవగాహన కూడా పెరుగుతుంది. మరొక విషయం ఏమిటంటే ఇలాంటి ప్రదర్శనలు ఇంజనీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేయటం వల్ల రైతులు, ఇన్నోవేటర్లను నేరుగా కలుసుకోవటం వల్ల ఇంజనీరింగ్ కళాశాలలు కూడా ప్రజలకోసం పాటు పడేవే అన్న సందేశం ప్రజల్లోకి వెళ్ళి, సమాజానికి అవసరమైన సృజనలు వెలుగులోకి వచ్చే అవకాశాలు మెండుగా వుంటాయి. ఇలాంటి ప్రదర్శనలు మరిన్ని కళాశాలలు ఏర్పాటు చేస్తే, సమాజ అభివృద్ధి పట్ల తమకూ బాధ్యత వుందని చెప్పినట్లవుతుంద"ని బ్రిగేడియర్ గణేశం అన్నారు.

ప్రదర్శనలో సంస్థ అధ్యాపకులు, అధికారులు, విద్యార్థులు ఇన్నోవేటర్లను కలిసి, చర్చించి అనేక విషయాలను అవగతం చేసుకోవడం జరిగింది. ఈ చర్చా కర్యక్రమంలో ఇన్నోవేటర్లు మల్లేష్, విశ్వనాథ రాజు, వెంకట కృష్ణుడు, పాండురంగారావు, ముల్లపూడి సత్యనారాయణ, మహిపాల్ చారి, గోదాసు నర్సింహ, గురుమూర్తి, గణేష్, పటాన్ సైదా మొదలైన ఇన్నోవేటర్లు చురుగ్గా పాల్గొన్నారు. ప్రదర్శన అనంతరం సంస్థ యాజమాన్యం ఇన్నోవేటర్లకి ధన్యవాదలు తెలియజేసి వారిని ఉచితరీతిని సత్కరించడం జరిగింది. ●




## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.



విక్రం రాథోడ్ సైకిల్ పంపు




రోషన్‌లాల్ విశ్వకర్మ చెరుకు కణుపులను కత్తిరించే సాధనం





గోపాల్ భీసే సైకిల్ నాగలి





మల్లేష్‌సోలార్ స్ప్రేయర్, లైటు ఫ్యాన్ల రిమోట్

హైదరాబాద్ వచ్చినపుడు
'పల్లెసృజన' కార్యాలయాన్ని
తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి
సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.
'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :
67, రోడ్ నెం. 2, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959,
సెల్ : 96528 01700.


మీ సంతకం ఎప్పుడు మీ ఆటోగ్రాఫ్‌గా మారుతుందో, అప్పుడే మీ జీవితం సార్థకమైనట్లు.

# విద్యార్థులు - సామాజిక బాధ్యత - జ్ఞాన సముపార్జన
## 'హితం కళాశాల'లో రైతుల ఆవిష్కరణల ప్రదర్శన



విద్య అనేది వివేకం మరియు జ్ఞానం నింపే వెలుగు రేఖలా వుండాలి. ముఖ్యంగా సాంకేతిక విద్య సమాజంలోని సమస్యలకు సరళతరమైన పరిష్కారాలను చూపడంలో ముందుండాలి. నగరంలోని 'హితం' (హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ & మేనేజ్‌మెంట్) కళాశాల తమ విద్యార్థులలో సామాజిక సమస్యలపై అవగాహన, సాంకేతిక విద్య అనువర్తనాల ఆవశ్యకతను పెంపొందించటం కోసం 1 మార్చి, 2017న కళాశాల ప్రాంగణంలో 'పల్లెసృజన' ఆధ్వర్యంలో రైతుల వినూత్న ఆవిష్కరణల ప్రదర్శన మరియు 'ఫర్డ్యూ' విశ్వవిద్యాలయం వారి 'హితం-ఎపిక్స్' (ఇంజనీరింగ్ ప్రాజెక్ట్స్ ఇన్ కమ్యూనిటీ సర్వీస్) విద్యార్థుల నమూనా ప్రాజెక్టులల ప్రదర్శన సంయుక్తంగా నిర్వహించింది. ప్రదర్శనలకు ముందు నిర్వహించిన పరిచయ కార్యక్రమంలో అతిథులైన పల్లెసృజన వ్యవస్థాపకులు బ్రిగేడియర్ పోగుల గణేశం మరియు 'ఫర్డు-ఎపిక్స్' డైరెక్టర్ డా. విలియం ఓక్స్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.

"నిర్దేశిత ప్రణాళికతో విద్యార్థులు, అధ్యాపకుల పర్యవేక్షణలో కళాశాల సమీపంలోని గ్రామాలను సందర్శించి, గ్రామస్తులతో చర్చించి, వారి దైనందిన అవసరాలలో సాంకేతిక నైపుణ్యతను ఎక్కడ ఉపయోగించవచ్చో గుర్తించి, వారి సమస్యలను పరిష్కరిస్తూ దానిని ఇంజనీరింగ్ పరిజ్ఞానంతో పోల్చి సరైన జ్ఞాన సముపార్జనతో ముగింపు ఇవ్వడమే ఎపిక్స్ యొక్క ఉద్దేశ్య"మని డా. ఓక్స్ స్పష్టం చేశారు.

"సమాజంలోని సమస్యలపట్ల విద్యార్థులు కేవలం సానుభూతి చూపిస్తే సరిపోదు. సమస్య లోతును అధ్యయనం చేసి ఆ బాధను బాధితులలో పరకాయ ప్రవేశం చేసి స్వయంగా అర్థం చేసుకుని సరళతరమైన పరిష్కారాన్ని

**నేను 'హ్యాండ్‌సమ్'గా వుండే వ్యక్తిని కాదు కానీ, అవసరమున్న 'సమ్' పీపుల్‌కి నా 'హ్యాండ్' ఇవ్వగలను.**



చూపడమే ఇంజనీర్ల నిజమైన బాధ్యత" అని బ్రిగేడియర్ గణేశం అన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు గణేశం గారి మాటలను ఎంతో ఆసక్తితో విన్నారు. సామాజిక అంశాల ఆధారంగా చేసిన ఇంజనీరింగ్ ప్రాజెక్టులకు విద్యార్థుల ఆలోచనలను గుర్తిస్తూ వారికి అతిథులు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాల ప్రదర్శనను అతిథులు, ఇతర విద్యార్థులు, అధ్యాపకులు మరియు తల్లిదండ్రులు తిలకించి వారి సూచనలు, సలహాలు అందించారు.

అనంతరం వివిధ సృజనాత్మక రైతులు తమ వినూత్న ఆవిష్కరణలను కళాశాల ప్రాంగణంలో ప్రదర్శించి పలువురు అడిగిన సందేహాలకు సమాధానమిచ్చారు. విద్యార్థులు ఆవిష్కర్తలను పలు ఆసక్తికరమైన ప్రశ్నలడిగారు. ప్రతి ఆవిష్కరణ వెనుక ఒక గొప్ప కష్టం దాగివుంది. ప్రతి కష్టానికి కనుగొన్న పరిష్కారంలో విశిష్టత, ప్రత్యేకతలు ఉన్నాయి. వాటిని ఒక పద్ధతిలో సేకరించి, వారి ప్రయత్నాలకు తగిన గుర్తింపు వచ్చేలా కృషి చేసిన పల్లెసృజనను విద్యార్థులు, అధ్యాపకులు అభినందించారు. ప్రఖ్యాత ఐఐటిలు సాధించలేని పేటెంట్లను గ్రామీణ ఆవిష్కర్తలకు సాధించింది పల్లెసృజన. సమస్యనుండే పరిష్కాం కనుగొనే వీరందరిని 'గ్రాస్‌రూట్స్ ఇన్నోవేటర్స్' అని ఎందుకంటారో అందరికీ అర్థమయ్యేలా ప్రదర్శన సాగింది. ప్రదర్శనలో పాల్గొన్న ఇన్నోవేటర్లను హితం కళాశాల సన్మానించింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్, ప్రిన్సిపాల్, డీన్, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ●









ఒకరిని ఓడించడం చాలా సులువు, మరొకర్ని గెలుచుకోవటమే చాలా కష్టం.

# అరటి బోదెలతో ఆరోగ్యవంతమైన 'షేవింగ్ బ్రష్'



'హెపటైటిస్' వ్యాధి వ్యాప్తిక కారణాలను వ్రాస్తూ వార్తా పత్రికలలో వచ్చిన ఒక వార్తా ఆధారంగా ఈ వ్యాధి వ్యాప్తి కావటానికి కారణాలలో 'షేవింగ్ బ్రష్' కూడా ఒకటి అని తెలుసుకున్నారు 'అక్కినేని ప్రసాద్' గారు. అయితే గ్రామాల్లో కాని, పట్టణాల్లో కాని ఏ మంగలి షాపుకు వెళ్ళినా ఒకటి లేదా రెండు షేవింగ్ బ్రష్‌లతోనే వారు గడ్డాలు గీకేందుకు ఉపయోగించడం చూడవచ్చు. మార్కెట్‌లోకి ఎన్నో రకాల 'వాడి పారవేసేవి (యూజ్ & త్రో)' తయారు చేయటం జరిగింది కాని, గడ్డం చేసుకునేందుకు వినియోగించే బ్రష్ తయారు అయినట్లు తెలియటం లేదు.

సరిగ్గా ఇక్కడే క్రిష్ణా జిల్లా కంకిపాడు మండలంలోని పందిపాడు గ్రామవాసి 'అక్కినేని రామ్‌ప్రసాద్' కు ఇలాంటి 'వాడి పారవేసే షేవింగ్ బ్రష్' తయారు చేస్తే బావుంటుందనే ఆలోచన వచ్చింది. ఐటిఐ వరకు చదివిన ఇతను ఇది తయారు చేస్తే తనకు వ్యాపారాత్మకంగాను, సమాజానికి ఎంతో కొంత మేలు చేసినట్లూ అవుతుందని ఆలోచించాడు.

ఈ ఆలోచన వచ్చిన వెంటనే మార్కెట్‌లో లభించే వివిధ రకాల షేవింగ్ బ్రష్‌లను పరిశీలించాడు. ఇవి జంతువుల వెంట్రుకలతో తయారైనవి లేదా ప్లాస్టిక్‌తో తయారైనవే ఎక్కువగా ఉండటం గమనించాడు.

జంతువుల వెంట్రుకలను పరిశీలిస్తే అవి ఇతర దేశాలలో 'బోర్, స్వైన్' అని పిలువబడే జంతువుల వెంట్రుకలు. మన వాడుకలో 'పంది' అని పిలువ బడుతున్న వాటి వెంట్రుకలతో తయారైనవి. వీటివలన ఇంకా ఎక్కువగా అంటువ్యాధులు సోకే ప్రమాదం కూడా ఉందని తెలుసుకున్నాడు. ఇక ప్లాస్టిక్‌తో తయారు చేసినవి ఒకసారి వాడి పారవేయటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరిగే అవకాశాలు ఉన్నాయని గమనించాడు. వీటన్నిటికి పరిష్కారంగా కొన్ని 'న్యాచురల్ ఫైబర్స్'ని పరిశీలించాడు. వాటిలో కొన్ని చర్మానికి ఎటువంటి హాని చెయ్యవని తెలుసుకున్నాడు.

అయితే వీటిని బ్రష్‌లుగా వాడటానికి మరికొంత

**అందరికీ సమానమైన ప్రతిభ ఉండకపోవచ్చు కానీ ప్రతిభను పెంచుకునే అవకాశాలు అందరికీ సమానమే.**

ఆధునిక పద్ధతులను అనుసరించవలసి వచ్చింది. వీటిలో ముఖ్యంగా 'అరటి నార'తో తయారు చేసినవి చర్మ సౌందర్యాన్ని మరింత ఇనుమడింప జేసేలా ఉన్నాయని గమనించి, వాటితోనే షేవింగ్ బ్రష్ తయారు చేస్తే బావుంటుంది అనుకున్నాడు. ఈ అరటిని ఎన్నుకోవటం వల్ల అరటి రైతులు గెలలను కొట్టివేసిన తర్వాత ఆ చెట్లను వృధాగా పొలం గట్టున పారవేయటం వల్ల రైతుకు ఎటువంటి లాభం చేకూరదని గ్రహించి, వీటితో బ్రష్ తయారు చేస్తే రైతుకు కూడా కొంత వరకు అదనపు ఆదాయం అందించినట్లు అవుతుంది కదా అనుకున్నాడు.

రైతులు గట్లపై వృధాగా పారవేసే అరటి బోదెలను సేకరించి, వాటిని ఎండబెట్టి, దాన్ని నారగా తయారు చేసి, ఆ నారతో బ్రష్‌ను తయారు చేస్తున్నారు. అలా రైతు వ్యర్థాల నుంచి ఒక ఉపయోగకరమైన, వినియోగ దారునికి నిరంతరం అవసరమయ్యే వస్తువుగా రూపుదిద్దగలిగాడు ప్రసాద్. దీనివల్ల రైతులకు వారి దిగుబడి ఆదాయం పెరగటంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి కదా అనుకున్నాడు. ఈ బ్రష్‌ల తయారీలో మహిళల అవసరం ఎక్కువగా ఉంటుంది కాబట్టి వారికి ఉపాధి పెరుగుతుంది. రామ్‌ప్రసాద్ చేస్తున్న ఈ కృషిలో అతని భార్య సౌజన్య చేదోడు వాదోడుగా ఉంటూ ఉత్పత్తి చేయటంలో తన సహకారాన్ని అందిస్తోంది.

ప్రస్తుత సమాజంలో అంటువ్యాధుల ప్రభావం



చాలావరకు ఉంది. ఆరోగ్య పరిరక్షణతో పాటు, అవసరం తీరే విధంగా ఈ బ్రష్‌ల తయారీని చేపట్టి తను వ్యాపారంలో స్థిరపడటమే కాక, సమాజానికి కూడా ఆరోగ్యాన్ని పంచుతున్నాడు అక్కినేని రామ్‌ప్రసాద్. అంటువ్యాధులనేవి మనకు తెలియకుండానే మన దినచర్యలో భాగమైన అలవాట్ల ద్వారా వ్యాప్తి చెందుతాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం 'హెపటైటిస్' వ్యాధి మనదేశ జనాభాలో 5% మందికి ఉంటుంది. ఒకే సేవింగ్ బ్రష్‌ను అనేక మందికి వాడటం ద్వారా ఇటువంటి వైరస్‌లు ప్రబలే అవకాశముంది అన్నది దాని సారాంశం.

అక్కినేని రామ్‌ప్రసాద్ ప్రారంభించిన ఈ ఉత్పత్తి వల్ల రైతులకు అదనపు ఆదాయంతో పాటు, మహిళలకు ఉపాధి, వినియోగదారులకు ఎటువంటి అంటువ్యాధులు సోకుతాయనే భయం లేకుండా లాంటి మరిన్ని ప్రయోజనాలు కల్పించడం జరుగుతోంది. ప్రకృతి సహజమైన అరటితో తయారైన ఈ బ్రష్‌ను వినియోగించడం వల్ల చర్మానికి సున్నితమైన మసాజ్ లాంటిది జరిగి చర్మగ్రంథులు శుభ్రపడటంతో పాటు చర్మం మరింత కాంతివంతంగా తయారవుతుంది అంటాడు రామ్‌ప్రసాద్.

ఈ బ్రష్ ఖరీదు కూడా అందరికీ అందుబాటులో ఉండేలా కేవలం 6 రూపాయలకే లభించేలా చెయ్యటానికి అనేక ప్రయోగాలు చేసి బ్రష్‌ను తయారు చేయటం జరిగింది. ప్రజలకు ఆరోగ్యాన్ని అందించే షేవింగ్ బ్రష్‌ను అందించిన అక్కినేని రామ్‌ప్రసాద్ ఎంతో అభినందనీయుడు.

ఆరోగ్యాన్ని అందించే షేవింగ్ బ్రష్‌ను తయారు చేసిన రామ్‌ప్రసాద్ గారు ఈ ఇన్నోవేషన్‌ను దేశ ప్రజలందరికి అందించాలన్న ఉద్దేశ్యంతో తగు ఆర్థిక, మార్కెటింగ్ సహాయాలకై ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ప్రయత్నాలు చేస్తున్నారు. జాతీయ, అంతర్జాతీయ పురస్కారల కొరకు కూడా ప్రయత్నిస్తున్నారు. గత మార్చి, 2017లో ఎన్ఐఆర్‌డిపిఆర్, హైదరాబాద్ వారు ప్రసాద్ ఇన్నోవేషన్‌ను గుర్తించి 50 వేల రూపాయల నగదు బహుమతిలో పురస్కరించారు.

**అక్కినేని రామ్‌ప్రసాద్ ఫోన్ : 94916 09694**

**మీ ప్రమేయం లేకుండా మీరు ఏదీ సాధించలేరు. మీ ప్రమేయమే ఉంటే ఎప్పటికీ ఓడిపోలేరు.**

# ఇతర రాష్ట్రాల పల్లెకబుర్లు

**27301**

**పశువులకు తగిలిన గాయాలు మాన్పడానికి :**

పొలలో పని దున్నేటప్పుడు, అడవులలో తిరిగేటప్పుడు ఇతరత్రా పశువులకు గాయాలు కావడం సర్వసాధారణం. సరియైన సమయంలో సరియైన చికిత్స చేయకపోతే అవి కురుపులుగా మారి ప్రమాద స్థాయికి చేరే అవకాశముంది. పశువుకి కూడా చాలా బాధగా వుంటుంది. దీనికి రకరకాల మందులు వాడినా తమిళనాడు తిరుచ్చి ప్రాంతానికి చెందిన 'పురై కొక్కలన్ వెలంకపట్టయ్' అనే రైతు ఒక సులభమైన చిట్కా వాడుతూ వుంటాడు.


పశువులకు గాయమైనపుడు అతను 'బొక్కెన అకు' గుప్పెడు తీసుకుని మెత్తగా నూరి ఆ ముద్దను గాయంపై వేసి కట్టు కట్టాలి. ఇలా రోజుకు ఒకసారి చొప్పున మూడు రోజుల పాటు చేస్తే గాయం నయమవుతుంది అంటారీయన.



**27304**

**పశువులలో కాలు వాపులు తగ్గటానికి :**

పశువులకు నడకలో కాలు బెణికినప్పుడు వాపు వచ్చే అవకాశముంటుంది. అప్పుడు పశువు నడవలేక బాధ



పడుతుంటుంది. ఆ వాపు త్వరగా తగ్గటానికి తమిళనాడుకు చెందిన రైతులు ఒక చిట్కాను ఉపయోగిస్తుంటారు.

వారు 'సన్న జముడు' ఆకులను ఈనెలు లేకుండా తీసి, అందులో కొద్దిగా వాము కలిపి ముద్దగా నూరి ఆ మిశ్రమాన్ని 50 మి.లీ. వేపనూనె లో మరిగించి, చల్లారిన తర్వాత పశువుకు వాపున్న కాలికి కట్టుగా కడితే వాపు త్వరగా తగ్గుతుండటంతో ఈ పద్ధతిని విరివిగా ఉపయోగిస్తూ వుంటారు.

**27307**

**రసంపీల్చే పురుగులు, చీడల నివారణకు సేంద్రియ మందు :**

ఎక్కువగా కూరగాయల మొక్కలు మరియు ఇతర పంటలపై రసంపీల్చే పురుగు సోకిందంటే దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశముంటుంది. వీటికి సరియైన సమయంలో నియంత్రణ మార్గాలను ఉపయోగించడం ఎంతో అవసరం. గుజరాత్ రాష్ట్రానికి చెందిన చోటా ఉదేపూర్‌లోని 'రవిదాస్‌భాయ్ రాందాస్ భాయ్ రత్వా' అనే రైతు ఒక సేంద్రియ పద్ధతిలో తయారు చేసుకున్న

**మీరు మీ కర్తవ్యానికి సెల్యూట్ చేస్తే ఇంకెవరికీ సెల్యూట్ చెయ్యవలసిన అవసరం లేదు.**
**కానీ మీరు మీ కర్తవ్యాన్ని పొల్యూట్ చేస్తే అందరికీ సెల్యూట్ చెయ్యాల్సి వస్తుంది.**



మిశ్రమాన్ని వాడుతూ వుంటాడు. దీనికతను 5 కిలోల వేప ఆకులు, 2 కిలోల జిల్లేడు ఆకులు, మొగ్గలు, పూలను సేకరించి, వాటికి ఒక కిలో 'చెంగ నార', ఒక కిలో తక్కెల ఆకు, ఒక కిలో అడ్డసరం ఆకులు, ఒక కిలో మెంతుల పొడిని కలిపి 25 లీటర్ల గోమూత్రంలో కలిపి 15 రోజుల పాటు గాలి చొరబడకుండా మూత బిగించిన డ్రమ్ములో వేసి మురగబెడతాడు. తర్వాత దీన్ని వడగట్టి, 15 రోజులు పాతబడిన పులిసిన మజ్జిగలో కలిపిన తర్వాత 14 లీటర్ల నీటిలో ఒకలీటరు ఈ మిశ్రమాన్ని కలిపి 6 రోజులకోసారి చొప్పున రెండు లేదా మూడుసార్లు పంటలపై పిచికారి చేస్తాడు. ఇలా చేయటం వల్ల రసంపీల్చే పురుగులు, ఇతర చీడల పీడ కూడా వదులుతుంది అంటారీయన.

**27311**

**పశువుల పేగులలో నులిపురుగుల నివారణ చికిత్స :**

పశువులలో ముఖ్యంగా దూడలలో నులిపురుగుల తాకిడి ఎక్కువగా వుంటుంది. ఇలాంటప్పుడు పశువులు, దూడలు ఎక్కువగా పారుకుంటూ వుంటాయి. ఈ నులిపురుగుల నివారణకు గుజరాత్‌కు చెందిన 'కమలాబా పున్నీస్ జాలా' అనే మహిళా రైతు ఒక చికిత్సను ఉపయోగిస్తూ వుంటుంది. ఆమె 200 గ్రా. గరిక గడ్డిని తీసుకుని మెత్తగా నూరి నీటితో కలిపి ఆ ద్రావకాన్ని రోజుకి రెండుసార్లు చొప్పున 3 రోజులపాటు పశువుకు తాపిస్తుంది. దీంతో నులిపురుగులు నివారించబడతాయి అంటుందామె.



దీనికే ఆమె మరో పద్ధతిని కూడా ఉపయోగిస్తూ వుంటుంది. 'తెల్ల దురదగొండి' కాయలను తీసుకుని మెత్తగా నూరి పులిసిన మజ్జిగలో కలిపి పశువు చేత తాగిపిస్తుంది. ఈ పద్ధతి కూడా సమర్థవంతంగా పని చేస్తుంది అంటుందీమె.

**27309**

**పత్తిలో గులాబి రంగు పురుగుల నివారణకు :**

ప్రత్తి పంటలో గులాబిరంగు పురుగు ఆశించినచో అవి కాయలలో తమ స్థావరాన్ని ఏర్పాటు చేసుకుని వుంటాయి కనుక ఆ కాయ ప్రత్తి బాగా పగలదు, విత్తనాలను ఈ పురుగులు తినేస్తాయి కనుక పత్తి తూకం రాదు, నాణ్యత కూడా ఉండదు. దీని నివారణకు గుజరాత్‌కు చెందిన 'నాజ్జీభాయ్ డెత్రోజా' అనే రైతు సేంద్రియ పురుగు మందును కనుగొన్నాడు.

ఇతను దీని నివారణకు గోమూత్రము, వేప కాయలు, కుంకుడు కాయలను ఉపయోగిస్తాడు. ఈ మిశ్రమం తయారు చేయటానికి అతను 5 కిలోల ఎండిన వేప కాయలను పొడిగా చేసి, అందులో 500–700 గ్రా. కుంకుడు కాయల పొడిని కలిపి ఈ మిశ్రమానికి 10 లీటర్ల గో మూత్రంను జోడించి, ఆరు రోజుల పాటు మురగబెట్టిన తర్వాత దీన్ని వడగట్టి 250 మి.లీ. మిశ్రమాన్ని 15 లీటర్ల నీటిలో కలిపి ప్రత్తి పంటపై ఉదయం, సాయంత్రం పిచికారి చేస్తాడు. ఇదే మిశ్రమాన్ని బెండ పంటపై కూడా వాడి మంచి ఫలితాలను పొందాను అంటున్నాడు నాగ్జీభాయ్. ●

**కేవలం విజయగాథలు చదివితే వివరాలు మాత్రమే తెలుస్తాయి. అదే అపజయాల కథలు చదివితే విజయాలకి మార్గం దొరుకుతుంది.**



# మొబైల్ రైతు బజారు

– పోలి నాయుడు, విజయనగరం జిల్లా.

**15వ చిన్నశోధయాత్ర విజయనగరం జిల్లా పార్వతీపురం నుండి ప్రారంభమైంది. తొలిరోజు ఆ ప్రాంతంలోని ఒక రైతు 'పోలినాయుడు' యాత్రలో కలిసి తన లాంటి రైతులను పీడిస్తున్న సమస్య గురించి తెలిపారు. అంతే కాకుండా ఆ సమస్య –పరిష్కారం కూడా తాను ఆలోచించానని, దాన్ని వ్రాసానని చెప్పి ఒక 20 పేజీల పుస్తకాన్ని మా చేతిలో పెట్టాడు. విజయనగరం జిల్లా కొమరాడ గ్రామ రైతు పోలినాయుడు గారు సమస్యను సమగ్రంగా పరిశీలించిన విధానం, పరిష్కారాన్ని వెతికే పద్ధతి, పరికరం ఎలా ఉండాలో అతి క్షుణ్ణంగా వివరించిన తీరు అబ్బుర పరిచాయి. ఇలాంటి సమస్య –పరిష్కారం ఇంత అద్భుతంగా వ్రాయడం నిజంగా ఏ ఇంజనీర్‌కైనా తరమా అనిపించింది. ఆయన మా చేతికిచ్చిన వ్రాతపూర్వక సమస్య–పరిష్కారాన్ని ఈ క్రింద ప్రచురిస్తున్నాం. పోలినాయుడు గారికి 'పల్లెసృజన' కృతజ్ఞతలు.**

**- ఎడిటర్**

ఇది ఒక నాలుగు చక్రాల వాహనం. ఈ వాహనం మెకానిజం మరియు వినియోగం, ఆర్థికపరమైన అంశాలు, వ్యవసాయంపై ఆధారపడే భారతదేశంలో 60% మందిలో వ్యవసాయ ఉత్పత్తులు, అమ్మకం వెనకున్న సమస్యకు ఓ చిన్న పరిష్కారం కోసం చేసే ప్రయత్నమే ఈ వాహనం తయారీ వెనక వున్న ఉద్దేశ్యం.

వ్యవసాయ ఉత్పత్తులైన పండ్లు, కూరగాయల అమ్మకం విషయంలో రైతుకు – వినియోగదారునికి మధ్య మధ్యవర్తి ప్రమేయం అధికంగా ఉంటోంది. ఈ విషయంలో కొన్ని సందర్భాల్లో తప్ప చాలా సార్లు ఇటు రైతుకు, అటు వినియోగదారుడికి నష్టం జరుగుతోంది. ముఖ్యంగా పండ్లు, కూరగాయల అమ్మకం విషయంలో వినియోగదారుడు చెల్లిస్తున్న ధరలో సగంకన్నా తక్కువే రైతుకు చేరుతోంది. దీన్ని అధిగమించటానికి ఈ వాహనం వల్ల చిన్న ప్రయోజనం ఉంటుందని ఆశిస్తున్నాను.

**పండ్లు – అమ్మకం :** ప్రస్తుతం దేశంలో పండ్ల అమ్మకంలో ఓ సాంప్రదాయ వ్యవస్థ ఉంది. పండ్ల తోటల్లో పెద్ద, చిన్న వ్యాపారులు తోటల్లోనే వాటిని కొనడం, అక్కడినుండి వినియోగ దారుడికి చేరవేయడంలో వున్న అనేక మలుపులు, వ్యయ ప్రయాసలు, లాభ నష్టాలు అన్నీ వాళ్ళవే. అయితే ఇందుకు ప్రధాన కారణం అన్ని ప్రాంతాల్లో, అన్ని రకాల పండ్లు పండవు. అన్ని కాలాల్లోనూ పండవు. ఇవి ఇతర రాష్ట్రాల నుండి రవాణా చేస్తున్నారు. ఈ వ్యాపారంలో పండించే రైతు – వినియోగదారుడు మధ్య నేరుగా వున్న సంబంధం బహు తక్కువ అనే చెప్పవచ్చు.

**కూరగాయల ఉత్పత్తి – అమ్మకం :** ఈ విషయంలో పండ్ల కంటే రైతు తన ఉత్పత్తులు అమ్మడంలో వినియోగదారుడికి ముందున్నాడు. వ్యవసాయ రంగంలో వినియోగదారుడికి రైతుకు నేరుగా సంబంధం ఉన్న రంగాల్లో ఇదే ఎక్కువ. ఆహార పరిశ్రమలో కీలకమైన రంగం. నేను ప్రస్తావిస్తున్న వాహనం అవసరం – ఆవశ్యకత అధికంగా ఉన్న రంగం కూడా ఇదే.

సాంప్రదాయ పద్ధతుల్లో గంపలు, కావిడులు, తోపుడు బండ్లమీద మరియు దుకాణాల్లో కూరగాయలు అమ్ముతున్నారు. ప్రస్తుతం ఈ పద్ధతి వల్ల అమ్మే వ్యక్తి తక్కువ సమయంలో ఎక్కువ మంది వినియోగదారులను చేరలేక పోతున్నారు. దీనికి ప్రధాన కారణం బరువులు అధికంగా మోయలేక పోవడం, బండిపై తోయలేక పోవడం. అందువల్ల తక్కువ బరువున్న కూరగాయలు అమ్మడం, వాటిపైనే ఆరోజు తలసరి సంపాదన ఆశించడం వల్ల సగటున ఒక కిలో కూరగాయలపై అధిక మొత్తంలో లాభం ఆశించడం వల్ల వినియోగదారుడు అధికంగా ధర చెల్లించవలసి రావడం. లేదా రైతుకు తక్కువ చెల్లించడం. దీనివల్ల పోషకాహారం కొనుగోలు చేయలేని శక్తికి వినియోగదారుడు పడిపోవడం. ముఖ్యంగా పేద, దిగువ మధ్యతరగతి వర్గాలు నాణ్యమైన పోషకాలు అధిక ధరలు చెల్లించి కొనడం వల్ల ఎక్కువ మొత్తంలో ఆహారం కోనుగోలు చేయలేక పోవడం, దీనివల్ల శరీరానికి కావలసిన ఆహారం అందక అనారోగ్యం పాలవడం జరుగుతోంది. ఇది దేశ శ్రేయస్సుకు నష్టదాయకం. కూరగాయలకు అధిక డిమాండు ఉన్నా, సరఫరా విషయంలో కొన్ని అడ్డంకుల వల్ల ధరలు పెరుగుతున్నాయి. అలాగే ఉత్పత్తి కూడా మించడం కోసం తక్కువ సమయంలో ఎక్కువ మొత్తంలో కూరగాయలు, పండ్లు వినియోగదారుడి చెంతకు వెళ్ళడం అన్న అంశం పైనే ఈ వాహనం అవసరం ఉంది.

**వాహనం నమూనా :** ఈ వాసనం ఎలక్ట్రికల్ మోటారుతో నడపాలి. దీనికి కావలసిన విద్యుత్ శక్తి బ్యాటరీ ద్వారా పొందడం, బ్యాటరీని విద్యుత్తు మరియు సోలార్ పద్ధతి ద్వారా ఛార్జింగ్ చేయడం ఉద్దేశ్యం. అలాగే ఈ రెండు పద్ధతులు పని చేయనప్పుడు, విద్యుత్తు అందని సమయంలో అదనంగా డీజిలు, పెట్రోలు లాంటి ఇంధనంతో పని చేసే మోటారును కూడా ఇందులో అమర్చడం వల్ల అత్యవసర సమయాల్లో ఇది ఉపయోగ పడుతుంది.

**ఇంధనంతో నడిచే వాహనం ఉపయోగించడం వల్ల ఇబ్బంది :** ఈ వాహనం రోజులో 6 నుండి 12 గంటల వరకు కూరగాయలు,




పండ్లు అమ్మే ఉద్దేశ్యంతో వీధుల్లో తిరుగుతున్నపుడు అంత సమయం ఏకధాటిగా ఇంధనం ఖర్చవడం వల్ల అధికంగా ఖర్చవుతుంది. ఇది ఆర్థికంగా అంత ప్రయోజనం కాదు. అలాగే ఈ ఇంజను కూడా గంటల తరబడి పని చేయడం వల్ల త్వరగా అరుగుదలకు వస్తుంది. రిపేర్లు కూడా వస్తాయి. ఇది మధ్యలో ఆగిపోతే పనిదినం పోవడం, పర్యావరణం వల్ల నష్టం. అన్నింటికంటే ఆర్థికంగా లాభదాయకం కాదు. ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ రకం వాహనం తయారు చేయాలనుకున్నామో ఆ ఉద్దేశ్యానికే నష్టం.

**ఎలక్ట్రికల్ మోటారు వాడటం వల్ల లాభం :** ఈ వాహనం వీధుల్లో నడుపుతున్నపుడు ప్రతి ఇంటిముందు ఆగుతూ ఇంకో ఇంటికి వెళ్ళడం, వినియోగదారుని వద్దకు వెళ్ళాలన్న ఉద్దేశ్యం వల్ల ఆగి ఆగి వెళ్ళవలసి ఉంటుంది. అవసరం అయినప్పుడు మాత్రమే బేటరీ నుండి శక్తిని మోటారు తీసుకుంటుంది. మిగిలిన సమయంలో ఆఫ్‌లో వుంటుంది. మోటారు నిరంతరం తిరగవలసిన అవసరం లేదు. ఈ సౌలభ్యం ఎలక్ట్రికల్ మోటారు ఇస్తుంది. అందువల్ల ఎలక్ట్రికల్ మోటారు ఆవశ్యకత అవసరం. అయితే ఈ మోటారుకు ఇంధనం సరఫరా ఓ ప్రధాన సమస్య పర్యావరణ పరంగా మంచిది.

**అధిక సామర్థ్యం వున్న బ్యాటరీల వాడకం :** మోటారు నడపడం కోసం అధిక సామర్థ్యమున్న బ్యాటరీలే వాడాలి. ఇవి కొన్ని కిలోమీటర్ల దూరం నడుపగల శక్తిని ఇముడ్చుకోగలిగే సామర్థ్యం కలిగి వుండాలి. ఆర్థికపరంగా ఇలాంటి బ్యాటరీలు చాలా ఖరీదైనవి. అయినా వాహనం నడిపేట్టు చేస్తాయి.

**బ్యాటరీ ఛార్జింగ్ :** ఈ బ్యాటరీ ఛార్జింగ్ చేయడంలో రెడు పద్ధతులు ఉపయోగించుకోవలసి వుంటుంది. మొదటిది విద్యుత్ ఛార్జి,గ్ పద్ధతి, రెండోది సోలార్ ఛార్జింగ్ పద్ధతి.

**విద్యుత్ ఛార్జింగ్ పద్ధతి :** ఈ పద్ధతిలో సంవత్సరంలో అన్ని రోజులు ఎండలు తగినంత మోతాదులో వుండవు కావున ఇంటివద్దనే విద్యుత్తుతో బ్యాటరీ ఛార్జింగ్ చేసుకోవాల్సి వుంటుంది.

**సోలార్ ఛార్జింగ్ :** ఇది ఇప్పటికే విజయవంతమైన ప్రక్రియ అయినా వాహనాలు నడవటానికి తగినంత శక్తిని అందించడంలో ఇంకా పూర్తి స్థాయి విజయం సాధించలేదు. ఇంకా పరిశోధనలు జరుగుతునే వున్నాయి. అయితే మనం తయారు చేసుకునే వాహనం తక్కువ వేగం, తక్కువ దూరం ప్రయాణిస్తుంది కాబట్టి ఈ ప్రక్రియ విజయవంతంగా ఉపయోగించుకోవచ్చు అనే అనుకుంటున్నాను. పర్యావరణ పరంగా మేలు చేస్తుంది. వాహన తయారీలో ఖరీదయ్యే అంశం అని కొట్టి పారేయలేం.

**అత్యవసర పరిస్థితుల్లో మోటారు ఇంధనం ఆవశ్యకత :** పండ్లు, కూరగాయలు అమ్మే ఉద్దేశ్యంలో అధిక సమయం వీధుల్లో తిరగవలసి వుంటుంది. పైగా ఇవి నిల్వ ఉండటానికి సరుకులు రోజుల తరబడి అమ్మే అవకాశం లేదు. వాహనం చెడిపోయినా, సోలార్ సిస్టం సరిగ్గా పనిచేయక పోయినా, బేటరీలు ఛార్జింగ్‌లో ఏవైనా సాంకేతిక లోపం ఉన్నా మధ్యలో వాహనం ఆగిపోతుంది. తద్వారా వాహనంలోని సరుకులు పాడైపోతాయి. ఆరోజు పనిదినం పోతుంది, సరుకులూ పోతాయి. అందువల్ల ఈ వాహనం ఏ ఉద్దేశ్యంతో తయారు చెయ్యాలి అనుకొంటున్నామో ఆ ఉద్దేశ్యం చెడిపోతుంది. అందువల్ల ఈ వాహనం తయారు చెయ్యడంలో వున్న శ్రమంతా వృధా అయిపోతుంది. సోలార్, ఎలక్ట్రికల్ వ్యవస్థ చెడిపోయినపుడు ఈ వాహనం ఇంధనం సహాయంతో పని చేయడమే ఇందుకు పరిష్కారం.

**ఇంధన మోటారు వాడటం వల్ల రెండవ ప్రయోజనం :** కొంచెం దూర ప్రాంతంలో వున్న కూరగాయలను కొని తీసుకు రావడానికి ఇది ఉపయోగ పడుతుంది. ఈ వాహనం ఉపయోగించి కూరగాయలు అమ్మే ఉద్దేశ్యం వున్న వ్యక్తి ప్రధాన మార్కెట్‌కు వెళ్ళి తెల్లవారుఝామున కావలసిన సరుకులు కొని, ఆయిల్ మోటారు సహాయంతో తను అమ్మాలి అనుకున్న ప్రాంతానికి ఆయిల్ మోటారు సహాయంతో చేరవచ్చు. ఆపైన బ్యాటరీ ఛార్జింగ్‌ను వాడుకోవచ్చు. అన్ని అవసరాలకు బ్యాటరీ ఛార్జింగ్ చాలదు కదా. పైగా మార్కెట్‌లో కొంచెం దూరంలో ఉన్నపుడు ప్రక్రియ ఉపయోగ పడుతుంది. అన్నిటికంటే అత్యవసర సమయంలో ఇది ఉపయోగ పడుతుంది.

**వాహన సామర్థ్యం :** వంద కిలోలు + ఒక మనిషి బరువు లాగ గలగాలి మరియు దీనియొక్క వేగం కనీసం 5 కి.మీ. నుండి 15 కి.మీ. వరకు అయితే గరిష్ట వేగం ఎంత వున్నా ఉపయుక్తమే. ఒకరోజులో కనీసం 10 నుండి 20 కి.మీ.కు పైగా ప్రయాణించే ఇంధన సామర్థ్యం ఉండాలి.

**ఇంధన సామర్థ్యం :** ఇంధన సామర్థ్యం ఈ వాహనానికి వాడే బ్యాటరీ సామర్థ్యం, వాటిని ఛార్జింగ్ చేసే సోలార్ సిస్టం మరిన్ని విషయాలు చర్చించాలి.

**వాహన బాడీ నిర్మాణం :** ఇది తప్పనిసరిగా నాలుగు చక్రాలు కలిగి ఉండాలి. ఆటోలా మూడు చక్రాల వల్ల సరియైన బ్యాలెన్స్ కుదరదు. బాడీ వీలైనంత దృఢంగాను, తేలికగాను ఉండాలి. తేలికగా ఉండేందుకు అల్యూమినియం వాడితే మంచిది. కనీసం 10 సంవత్సరాలు మన్నిక కలిగి ఉండాలి. గాలి, నీరు, ఎండ వంటి వాటిని తట్టుకోవాలి. వాననీరు నిలబడి బండి బాడీ తుప్పు పట్టకుండా ఉండేట్టు ఉండాలి. వాహనానికి ఇరువైపులా

**ప్రేమించటానికి ఈ జీవితకాలం సరిపోదు. మరి ద్వేషించటానికి మనుషులకి సమయం ఎక్కడ్నించి వస్తుందో?**

కూరగాయలు ప్రదర్శించేందుకు వీలుగా డిజైను చేసుకోవాలి.

**సస్పెన్సు వ్యవస్థ :** బండి తరచూ ప్రయాణం చేయడం మరియు మన భారతదేశ గతుకు రోడ్లపై ప్రయాణం వల్ల వీధులు, కాలనీల్లో వున్న గతుకుల వల్ల రక్షణకు ఇది ఉపయోగ పడుతుంది.

**గేరు బాక్సు :** ఇందులో వాడే గేరు బాక్స్ భిన్నంగా ఉంటుంది. కనిష్ట వేగం 5 కి.మీ. నుండి పెంచుకుంటూ 15–20 కి.మీ. వరకు అవసరముంటుంది, రివర్స్ గేర్ ఉండాలి.

**వాహన పొడవు – వెడల్పు :** ఈ వాహనం పొడవు, వెడల్పు ఆటో కంటే ఒకక్క అంగుళమైనా తక్కువ ఉండాలి.

**టాపు నిర్మాణం :** దీని టాపు కొంచె, ఎత్తులో ఉండాలి. సోలార్ ప్యానల్స్ ఉండటం వల్ల ఇతరులు చేతులు పెట్టే అవకాశం ఉండకూడదు.

**నిర్మాణ వ్యయం :** ప్రస్తుత పరిస్తితుల్లో ధరలు విపరీతంగా ఉన్నాయి కనుక దీని నిర్మాణానికి కొంత అధిక మొత్తమే అవుతుంది.

**ఇంధన మోటారు మాడల్ :** 50 నుండి 100 సిసి శక్తిగల పెట్రోలు ఇంజన్ ఫోర్‌స్ట్రోక్ వాడాలి. సెల్ఫ్ మోటార్‌తో అనుసంధానమై ఉండాలి. ద్విచక్ర వాహన కంపెనీ మోటారు వాడితే మంచిది. ఎందుకంటే ప్రతి గ్రామంలో వీటి మెకానిక్‌లు అందుబాటులో వుంటారు. వీటి విడి భాగాలు కూడా సులభంగా లభిస్తాయి.

**చట్టపరమైన అడ్డంకులు :** మోటారు వాహనాల చట్ట ప్రకారం తప్పనిసరిగా 4 చక్రాల వాహన లైసెన్సు తీసుకోవాలి.

**ఆర్థిక, సామాజిక ప్రభావం :** దేశంలో ఇది ఓ మంచి ఆర్థిక ప్రభావం చూపవచ్చు. దైనందిన జీవితంలో ఆహార పదార్థాల రవాణా సరఫరాలో సులభతరం అవడం వల్ల ఆహార ఉత్పత్తులు తక్కువ ధరకు లభించే అవకాశముంది. కేవలం ఈ అంశమే కాకుండా ఈ వాహనం ఇతర ప్రయోజనాలకు ఉపయోగ పడుతుంది.

**చక్రీల పరిమాణం :** ఆటో చక్రాలు ఈ బండికి సరిపోవచ్చు. దృఢంగా, వెడల్పుగా ఉంటాయి. లేదా హీరో హొండా యాక్టివా స్కూటీ చక్రాలు కూడా సరిపోతాయి. వీటివల్ల కొంచెం అధిక మైలేజి వచ్చే అవకాశముంది.

**వాహనంలో మోటారు, బ్యాటరీల అమరిక :** వాహనానికి క్రింది భాగంలో వెనక కుడి వైపున ఎలక్ట్రిక్ మోటారు, మధ్యలో గేర్ బాక్స్, ఆయిల్ మోటరు అమర్చాలి. గేరు బాక్సును బ్యాటరీతోను ఆయిల్‌తోను నడిచే ఇంజన్‌లు ఉపయోగించుకునే విధంగా ఉంటాయి. ఎడమ వైపున ఆయిల్ మోటారు వుంటే రిపేర్లు చేయటానికి ఇబ్బంది ఉండదు. బ్యాటరీలు క్రింది భాగంలో ముందు వైపు ఉంటాయి. దీనివల్ల బరువు సమానంగా ఉంటుంది. బేలన్స్ విషయంలో ఖచ్చితత్వ ఉంటుంది.

**సోలార్ ప్యానళ్ళ అమరిక :** ఇవి పూర్తిగా వాహనం పై భాగాన అమర్చ వలసి వుంటుంది. అలాగే ఇరు ప్రక్కల కూడా ఉపయోగించుకునే అవకాశాన్ని పరిశీలించవచ్చు. వాహనం వెనక తలుపును పైకి ఎత్తి ఉంచుతాం కాబట్టి దానికి కూడా ఉపయోగించుకోవచ్చు.

**ప్రభుత్వం నుండి పన్ను రాయితీ కోరడం :** రైతుల కోసం, ప్రజలకు ఉపయోగార్థం కావున దీని తయారీలో, విడి భాగాలకు ప్రభుత్వ రాయితీలు లభిస్తే రైతుకు తక్కువ ధరలో అందుబాటులోకి తీసుకు రాగలం. నిర్మాణ వ్యయం తగ్గుతుంది.

**వాహన నిర్వహణ :** ఈ విషయంలో నిర్వహణ గురించి చర్చిస్తే బ్యాటరీలు, ఛార్జింగ్‌లో సాంకేతిక లోపం, సోలార్ పేనల్స్ పని చేయడంలో సాంకేతిక లోపం, వాటిని రిపేరు చేసే ఖర్చు, బ్యాటరీల జీవిత కాలం, అవి చెడిపోతే కొత్తవి అమర్చుకోవడం, వాటికయ్యే ఖర్చు, ఎలక్ట్రిక్ మోటారు వైండింగ్ కాలిపోవడం, దాని బేరింగులు మొదలైనవి నిర్వహణ ఖర్చులు. స్టార్టరు కండెన్సరు కాలిపోవటం, గేర్ల అరుగుదల, పళ్ళ చక్రాలు విరిగిపోవడం, క్లచ్ పరికరం తరచూ రిపేరు కావడం వంటి వాటిపై కూడా ఖర్చు వుంటుంది.

**ఈ వాహనం అవసరమయ్యే ఇతర రంగాలు :**

1. పచ్చళ్ళు, వడియాల వ్యాపారస్తులు.
2. దుప్పట్లు, గృహోపకరణాలు, స్టీలు సామాన్లు అమ్మేవారు.
3. పానీ పూరి, చాట్ వంటి ఆహార పదార్థాలు అమ్మేవారు.
4. పాలు, ఇతర ఆహార పదార్థాలు అమ్మేవారు.
5. ఈ తరహా వస్తు రవాణా వ్యవస్థలు అన్నింటికీ అవసరమగును.
6. వార్తా పత్రికల సరఫరాకు.
7. వృద్ధులు, వికలాంగులు, దగ్గరి దూరాలు ప్రయాణించడానికి.
8. నగరాలు, పట్టణాల్లో ట్రాఫిక్ అధికంగా వున్న ప్రాంతాల్లో, దగ్గరి దూరాలు ప్రయాణానికి ఇది అనుకూలం.

**ఆర్థిక తరుగుదల :** వాహనం దాదాపు 2 లక్షల వరకు ఖరీదు కావచ్చు. దానికి వడ్డీ లెక్కలేసుకుని, కాల క్రమంలో వాహనం తరుగుదల ఉంటుంది కాబట్టి విలువ తగ్గుతుంది. రెండు లక్షల విలువకు వడ్డీ సంవత్సరానికి 10–16 శాతం వరకు వుంటుంది. అలాగే ద్రవ్యోల్బణం ప్రతి సంవత్సరం సుమారు 9 నుండి రెండంకెలకు చేరుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని లెక్కించాలి. ఈ వాహనం వల్ల రెండింతలు లాభం వుంటుంది కనుక దీని జీవిత కాలం ఎక్కువగా ఉండాలి.

**మార్పులు – చేర్పులు :** ఇంజను సామర్థ్యం, బండి పొడవు, వెడల్పు విషయంలో స్పష్టంగా ఇలాగే ఉండాలి అనే నియమం లేదు. చివరిగా ఇది కూరగాయలు అమ్మడంలో అత్యుత్తమం అయి వుండాలి. రోజులో అతి ఎక్కువ మంది వినియోగదారుల చెంతకు చేరాలి. ఈ విషయం దృష్టిలో ఉంచుకుని నమూనా తయారు చెయ్యాలి. దీన్ని మొబైల్ రైతు బజారు అనవచ్చు.

**వివరాలకు సంప్రదించండి :** యం. పోలి నాయుడు, కొమరాడ గ్రా., మండలం, విజయనగరం జిల్లా. ఫోన్ : 9063539542,

**చేతకాదని ఎప్పుడూ చేతులెత్తేయకూడదు. సమస్యలు మనల్ని ఓడించనీయకూడదు.**

# స్పందన

శశిమోహన్ గారికి,

నేను ఈమధ్యనే హైదరాబాద్‌కు సమీపంలోని షంషాబాద్ ప్రాంతంలో కొంత పొలం కౌలుకు తీసుకుని, సేంద్రియ పద్ధతిలో కూరగాయల సాగు చేపట్టాను. 'పల్లెసృజన', ఇతర సేంద్రియ వ్యవసాయదారుల విలువైన సలహాలతో పంటలనైతే బాగానే పండిస్తున్నాను కానీ వాటిని మార్కెట్ చేయటంలోనే కొంత అసహనానికి గురి అవుతున్నాను. ఇది నేనొక్కడినే కాదు, ఈ ప్రాంత రైతులంతా ఈ విషయంలో మథన పడుతునే వున్నారు. కూరగాయలు మార్కెట్‌లో వినియోగదారులకు విపరీతమైన ఖరీదుగా మారాయి, కానీ రైతులకు మాత్రం గిట్టుబాటు ధర లభించడం లేదు. కాబట్టి రైతులు పండించిన కూరగాయలు తక్కువ దలారీల సహకారంలో వీలైనంత వరకు నేరుగా వినియోగ దారుడికి చేరేలా ఏదైనా మార్గం ఆలోచించి పత్రికులో ప్రచురిస్తారని ఆశిస్తున్నాము. కూరగాయల మార్కెటింగ్‌కు సంబంధించిన సరియైన పద్ధతి లభిస్తే రైతులతో పాటు వినియోగ దారులు కూడా సంతోషిస్తారు కదా?

**– జె. రామిరెడ్డి,** విశ్రాంత ఎపి సీడ్స్ అధికారి, సేంద్రియ రైతు, షంషాబాద్, హైదరాబాద్.

శ్రీ రామిరెడ్డి గారు, మీకు మార్కెట్ చేయటంలో ఎదురవుతున్న కష్టాలను మేము అర్థం చేసుకోగలము. ఈ సమస్య పరిష్కారం కోసం చాలామంది రైతులు ఎదురు చూస్తున్నారు. విజయ నగరం జిల్లాలో జరిగిన చిన్నశోధయాత్ర పార్వతీపురం గ్రామంలో ప్రారంభమైంది. అక్కడ ఒక రైతు మీరు చెప్పిన సమస్యకు ఒక పరిష్కారాన్ని వ్రాసి ఇవ్వడమైనది. ఈ సంచికలో దీన్ని ప్రచురిస్తున్నాము. ఆ రైతు సూచించిన పరిష్కారాన్ని సమాజంలో ఎవరైనా ఈ వాహనాన్ని తయారు చేసి అందుబాటులోకి తెస్తారని ఆశిద్దాం. **– శశిమోహన్,** ఎడిటర్

రాఘవ రెడ్డి గారికి,

పల్లెసృజన సమాజ శ్రేయస్సు కొరుకు పాటుపడుతున్న పత్రిక అనటంలో ఎటువంటి సందేహం లేదు. నేనైతే పత్రిక వచ్చిందే తడవుగా ఆత్రంగా తిరగేస్తుంటాను. మీ 'వాట్సాప్' పల్లెసృజన కుటుంబం కూడా ఎంతో బావుంది. వీలైతే ఈ కుటుంబంలో సభ్యుల సంఖ్య పెంచితే బావుంటుంది. ఇంకా ఎక్కువ ఇన్నోవేషన్లు మీకు, మాకు తెలిసే అవకాశముంటుంది.

**– జాజి,** గుంటూరు జిల్లా

జాజి గారికి, 'పల్లెసృజన' కుటుంబం 'వాట్సాప్ గ్రూప్' లాంటి సౌకర్యవంతమైన 'మాస్ కమ్యూనికేషన్' సాధనాలను సమర్థవంతంగా నిర్వహించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. త్వరలోనే వేలాదిమంది రైతులను, పాఠకులను సంధానం చేయడం పూర్తి అవుతుందని ఆశిస్తున్నాం. **– వీర రాఘవ రెడ్డి,** సంపాదకవర్గ సభ్యుడు.


## FORM IV

**PALLESRUJANA R.N.I. No. APTEL 12136/01/1/2011-TC**

| | | |
|---|---|---|
| 1. | Place of publication | : Ranga Reddy Dist |
| 2. | Periodicity of its publication | : Bi-Monthly |
| 3. | Printer's Name | : Narendra Grafix |
| | Nationality | : Indian |
| | Address | : 1-1-336/53, Vivek Nagar, Chikkadpally, Hyderabad - 500 020. |
| 4. | Publisher's Name | : P. Ganesham |
| | Nationality | : Indian |
| | Address | : P.No.102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Ranga Reddy Dist. A.P. |
| 5. | Editor's Name | : P. Ganesham |
| | Nationality | : Indian |
| | Address | : 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad. |
| 6. | Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | : N.A. |

I, P. GANESHAM, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date 28-4-2011

Signature of Publisher


ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం. కానీ ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానం.

## మహిపాల్ కల్టివేటర్

ఇన్నోవేటర్ : మహిపాల్ చారి



- 4/5 హార్స్‌పవర్ సామర్థ్యం గల డీజిల్ ఇంజన్‌తో 22 అంగుళాల వెడల్పు ఉంటుంది.
- అంతర సేద్యాలకు అత్యంత అనువైనది.
- ఎడమ చేతిలో గల యాక్సలేటర్‌తో వేగాన్ని నియంత్రించవచ్చు.
- హెక్టారుకు 3.5 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.
- రోజుకు 2 హెక్టార్ల పొలంలో కలుపు తీయవచ్చు.
- డెలివరీ సమయం - 10 రోజులు

## బూమ్ స్ప్రేయర్



ఇన్నోవేటర్స్ : సుభాని సోదరులు

- స్ప్రే చేయటానికి ట్రాక్టర్ డ్రైవర్ ఒక్కడే చాలు.
- 60 అడుగుల వెడల్పు స్ప్రే చేస్తుంది.
- హెక్టారు పొలాన్ని కేవలం 5 నిమిషాల్లో స్ప్రే చేస్తుంది.
- రోజుకు 50 హెక్టార్ల వరకు స్ప్రే చేయవచ్చు.
- పైరును బట్టి స్ప్రే చేసే ఎత్తును మార్చుకోవచ్చు.
- 100కు పైగా స్ప్రేయర్లు ఉభయ రాష్ట్రాల్లో సమర్థవంతంగా పని చేస్తున్నాయి.
- డెలివరీ సమయం - 20 రోజులు

## గ్రాస్ కట్టర్



- పెరటి తోటల్లో సులభంగా గడ్డిని కత్తిరించ గలదు
- సోలార్ సహాయంతో పనిచేసే తేలికైన పరికరం.
- 12V, 30 W, 2 A ల మోటార్ సహాయంతో పనిచేసే సాధనం.
- పొడవు 5 అడుగులు, బరువు 5 కి.
- డెలివరీ సమయం - 10 రోజులు

ఇన్నోవేటర్లు : సుభాని సోదరులు

## "శ్రీవరి వీడర్"

ఇన్నోవేటర్ : మహిపాల్ చారి



- మార్కెట్‌లో లభించే శ్రీవరి వీడర్లలో అత్యంత సమర్థవంతమైనది.
- శ్రీవరి సాగు రైతులకు అనువైనది.
- ఒకేసారి రెండు వరసలలో కలుపు తీస్తుంది.
- సాలు మార్చడం చాలా సులభంగా చక్రాలపై తిరుగుతుంది.
- బరువు 20 కిలోలకన్నా తక్కువ.
- 0.5 హార్స్‌పవర్‌ల ఇంజను సామర్థ్యం కలది. ఎకరాకు ఒక లీటరు డీజిల్ సరిపోతుంది.
- డెలివరీ సమయం - 10 రోజులు

## తోపుడు స్ప్రేయర్



ఇన్నోవేటర్స్ : సుభాని సోదరులు

- కేవలం ఒక వ్యక్తి నడిపే స్ప్రేయర్.
- ఒక రోజుకు ఒక వ్యక్తి 10-15 ఎకరాల్లో స్ప్రే చేయవచ్చు.
- సోలార్ సహాయంతో 5 గంటలలో బ్యాటరీ ఛార్జింగ్.
- ఒకసారి ఛార్జింగ్ చేసిన తర్వాత రోజంతా అవిరామంగా పని చేసుకోవచ్చు.
- 25 అడుగుల వెడల్పులో స్ప్రే చేస్తుంది. బరువు 110 కిలోలు.
- పైరును బట్టి స్ప్రే చేసే ఎత్తును 2 నుండి 8 అడుగుల వరకు పెంచుకోవచ్చు.
- ట్యాంకు సామర్థ్యం 50 లీటర్లు.
- జీవామృతం కూడా స్ప్రే చేసుకునే సదుపాయం.
- రైతుకు అవసరమైన విధంగా తయారు చేయబడింది.
- డెలివరీ సమయం - 10 రోజులు

PALLESRUJANA Telugu Bi-monthly March-April -2017 RNI No. APTEL 12136/01/01/2011-TC

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



























**చందా వివరాలు**

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| సంవత్సరానికి | 200/- | 800/- |
| రెండు సంవత్సరాలకి (ఒక పాత సంచిక ఉచితం) | 350/- | 1,400/- |
| మూడు సంవత్సరాలకి (రెండు పాత సంచికలు ఉచితం) | 500/- | 2,000/- |
| ఐదు సంవత్సరాలకి (నాలుగు పాత సంచికలు ఉచితం) | 800/- | 3,200/- |

పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్: 040-27111959, సెల్: 9866 00 1678
E-mail : president@pallesrujana.org Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.
మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

**M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.**
**SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023**

Narendra Grafix, Hyd. Ph.: 81257 99904